ప్రజాశక్తి

ఆదివారం 22 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మాట్లాడుతున్న కేంద్ర కార్మిక సంఘాల నేతలు

విశాఖ ఉక్కును కాపాడుకోవటమే లక్ష్యం

- 23న కలెక్టరేట్ వద్ద ధర్నా
- కేంద్ర కార్మిక సంఘాల నేతల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవటమే లక్ష్యమని, ఈ నెల 23న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నామని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఒంగోలు మల్లయ్య లింగం భవనంలో కేంద్ర కార్మిక సంఘాల నాయకుల సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి ఏఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వమే నడిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఈ నెల 23న కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలో కార్మికులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసరావు, ఏఐటియుసి నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు చుండూరి రంగారావు, సిపిఐ ఎంఎల్ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్‌టియు(న్యూ) నాయకులు సాయి పాల్గొన్నారు.

ఒంగోలులో మొదలైంది..!

- జనసేనలోకి బాలినేని రాకను స్వాగతిస్తూ ఫ్లెక్సీలు
- ఫ్లెక్సీలలో దామచర్ల బొమ్మ ఉండటంతో ఆగ్రహించిన తెలుగు తమ్ముళ్లు
- మున్సిపల్ అధికారుల ద్వారా తొలగించిన వైనం
- బాలినేని, దామచర్ల అభిమానుల మధ్య ముదురుతున్న వివాదం

చర్చిసెంటర్‌లో ఏర్పాటుచేసిన బాలినేని ఫ్లెక్సీని తొలగిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులో అనుకున్న విధంగా రాజకీయ రచ్చ మొదలైంది. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరకముందే వివాదాలు ముదురుతున్నాయి. జనసేనలోకి బాలినేని శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలుకుతూ చిరంజీవి ఫ్యాన్స్ ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పెద్ద దుమారాన్ని రేపాయి. 'జనసేన పార్టీలో చేరబోతున్న ప్రకాశం జిల్లా మెగస్టార్ వాసన్నకు శుభాకాంక్షలు' అంటూ మెగా ఫ్యాన్స్ పేరు మీద కొంతమంది యువకులు చర్చి సెంటర్‌లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఫొటోతో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఫోటోలు కూడా వేశారు. ఫ్లెక్సీలలో దామచర్ల జనార్ధన్ ఫొటో ఉండటం పట్ల తెలుగు యువత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ సిబ్బందికి చెప్పి.. ఆ ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మాట్లాడుతూ బాలినేని శ్రీనివాసరెడ్డి గత ప్రభుత్వంలో ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు తమను ఇబ్బందులకు గురిచేశారని, తమ మీద కేసులు పెట్టి, రౌడీషీట్లు తెరిపించారని, తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను హీనంగా చూసి, వేధింపులకు గురిచేశారని, తమ మీద దాడులు చేయించారని ఆరోపించారు. ఆయన మీద అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటి బాలినేని శ్రీనివాసరెడ్డిని పవన్‌కళ్యాణ్ ఎవరిని అడిగి జనసేనలో చేర్చుకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేన పార్టీలో చేరబోవడాన్ని ఖండించారు. పవన్ కళ్యాణ్ బాలినేనిని పార్టీలోకి తీసుకుంటే ఒంగోలులో కూటమి నియమాలను పాటించాల్సిన అవసరం లేదని తెగేసి ▶ 2లో

28న 'మన ఇల్లు-మన గౌరవం'

- ప్రత్యేక గృహ నిర్మాణ కార్యక్రమంలో నిర్మాణాలు పూర్తి
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మంజూరైన గృహాలన్నింటినీ పూర్తిచేయడానికి మన ఇల్లు- మన గౌరవం పేరుతో ప్రభుత్వం ఈ నెల 28న ప్రత్యేక గృహ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ నుండి కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, హౌసింగ్ ఈఈ, డిఈ, ఎఈలతో సమావేశమై ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకంలో జిల్లాకు కేటాయించబడిన గహ నిర్మాణాల పురోగతిపై మున్సిపాలిటీలు,మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజనా పథకం 1.0లో మంజూరైన ఇళ్ళలో అసంపూర్ణంగా ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తికి ఈ నెల 28న మన ఇల్లు- మన గౌరవం పేరిట కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఇందుకు సంబందిత అధికారులందరూ సన్నద్ధం కావాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లు హౌసింగ్ లేఔట్‌లలో పర్యటించి.. లబ్ధిదారులతో మాట్లాడి అసంపూర్ణంగా ఉన్న ఇండ్ల నిర్మాణాల పూర్తికి దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా మున్సిపాలిటీలలో ఎక్కువ లేఔట్లు ఉన్నాయని, కమిషనర్లు దీనిపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. అన్ని గ్రామాల్లో, మున్సిపాలిటీలలో లబ్ధిదారులను వారికి మంజూరు చేసిన గహాల వద్దకు తీసుకెళ్లి చూపించి, నిర్మించుకోవడానికి అవగాహన కల్పించాలన్నారు. ఈ గహ నిర్మాణాలన్నీ 2025 మార్చి నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందరోజుల లక్ష్యంలో జిల్లాకు 3,044 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యంగా కేటాయించగా, ఇప్పటి వరకు 345 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలిన 2,699 ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసేలా ఈ నెల 24 లేదా 25వ తేదీన మండల స్థాయిలో, ఈ నెల 26న గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారులను, హౌసింగ్ అధికారులను, ఎంపిడిఓలను, తహశీల్దార్లను ఆదేశించారు. ఆర్థిక పరంగా సమస్యలు ఉన్నట్లయితే స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించాలన్నారు. లేఔట్‌లలో ఇళ్ళ నిర్మాణాల పూర్తికి అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావడం ద్వారా సమస్య పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి వారం గహ నిర్మాణాల పురోగతిపై సమీక్షించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ కె.మాధురి, డిపిఓ జి.ఉషారాణి, డిఆర్‌డిఏ, మెప్మా పీడీలు టి.వసుంధర, టి.రవికుమార్, మైన్స్ డిడి బి.జగన్నాథరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి అంజల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



పవన్‌కళ్యాణ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కంది రవిశంకర్

జనసేన పార్టీలో చేరుతున్నా..

రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్

▲ 5లో

'స్వర్ణాంధ్ర-2047 విజన్'లో ప్రజలందరూ భాగస్వాములవ్వాలి

కలెక్టర్ జె.వెంకటమురళి

మాట్లాడుతున్న కలెక్టర్ జె.వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'స్వర్ణాంధ్ర 2047 విజన్ బాపట్ల' కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి శనివారం ఒక ప్రకటనలో కోరారు. స్వర్ణాంధ్ర 2047 కరపత్రాలు, గోడపత్రాలలో ప్రచురించిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ప్రజలెవరైనా తమ అభిప్రాయాలను తెలియపరచవచ్చని కలెక్టర్ అన్నారు. 2047 సంవత్సరం నాటికి భారత దేశానికి స్వాతంత్రం వచ్చి నూరేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో స్వర్ణాంధ్ర వైపు అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కొరకు చేపట్టే అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. స్వర్ణాంధ్ర, విజన్ బాపట్ల ప్రణాళికలో మీరు పాలుపంచుకోవాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా తమ సెల్ ఫోన్లలోనే అభిప్రాయాలను తెలియపరచవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిద్ధంగా ఉంచిన దరఖాస్తులు తీసుకుని లిఖితపూర్వకంగా ఇవ్వవచ్చని తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎస్ఐ మాధవరావుకు సన్మానం

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

హనుమంతునిపాడు ఎస్ఐ కె. మాధవరావును టిడిపి మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామాల్లోని సమస్యలను ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడైనా నాటు సారా, పేకాట జూదం నిర్వహిస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎస్ఐను కలిసిన వారిలో గాయం రామిరెడ్డి,ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి,కత్తి తిరుపాల్, మురహరి నరసయ్య, రెడ్డెం తిరుపతిరెడ్డి, రాజా రామిరెడ్డి, కూరాకు బాలనారాయణ, బలసాని కోటయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి,పెంచికల రామకష్ణ, కందుల వెంకటసుబ్బారెడ్డి, వేశపోగు ఎర్రయ్య, కూడలి దశరథ తదితరులు ఉన్నారు.

ఒంగోలులో మొదలైంది.!

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. బాలినేని శ్రీనివాసరెడ్డి బేషరతుగా దామచర్ల జనార్ధన్‌కు క్షమాపణ చెప్పి జనసేనలో చేరితో తమకు ఎలాంటి ఆక్షేపణ లేదన్నారు. అలాకాకుండా పవన్ కళ్యాణ్ ఒంగోలు వచ్చి బాలినేనికి జనసేన కండువా కప్పితే తాము నిరసన తెలియజేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ పరిణామం శనివారం ఒంగోలుతో పాటు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరకముందే నిరసనలు వ్యక్తం కావడం చర్చనీయాంశమైంది. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

ప్రకటన

ప్రకాశం జిల్లా ఒంగోలు టౌన్ భాగ్యనగర్ 4వ లైను నివాసము బోగిరెడ్డి కృష్ణారెడ్డి గారి భార్య బోగిరెడ్డి రమణమ్మ అను నేను యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నేను బోగిరెడ్డి కృష్ణారెడ్డి S/o అంజిరెడ్డి కారుమంచి గ్రామం అను వారి నుండి అన్నవరప్పాడు గ్రామ సర్వేనెంబర్ 7 ప్లాట్ నెంబర్ 64 ను రిజిస్టర్ విక్రయపత్రమును నెంబర్ 4390/2005 ద్వారా 27 గదులు కొనుగోలు చేసి యున్నాను. అయితే ఓరిజినల్ రిజిస్టర్ విక్రయ పత్రం నెం.4390/2005 ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్.తేదీ 11-09-2024న భాగ్యనగర్ 4వ లైన్ లో జిరాక్స్ తీసుకొని వచ్చుచుండగా పోయింది. ఎంత వెతికినను దొరకలేదు కావున సదరు డాక్యుమెంటు ఎవరికైనను దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ కుగాని సెల్ నెంబర్‌కు గాని సమాచారం తెలియపరచవలసినదిగా కోరుచున్నాను

ఇట్లు
భోగిరెడ్డి రమణమ్మ
W/o కృష్ణారెడ్డి,
భాగ్యనగర్ 4వ లైన్,ఒంగోలు.
ప్రకాశం జిల్లా
సెల్ : **8106873680**

మహారాజశ్రీ ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A No :194/2022
IN
E.P No : 58/2019

Between
నవులూరి అంజయ్య .... పిటిషనరు
మరియు
గట్టినేని చిరంజీవి మరియు ఇతరులు.. రెస్పాండెంట్లు
To
R4) ఆళ్ల హేమలత, **W/o** రామమోహనరావు
సీతారామపురం గ్రామం, మద్దిపాడు మండలం,
ప్రకాశం జిల్లా.
R5) కరణం ఝాన్సీలక్ష్మి W/o ఉమామహేశ్వరరావు,
సీతారామపురం గ్రామం, మద్దిపాడు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల E.P.లో మిమ్ములను మండవ మహాలక్ష్మమ్మ వారసులుగా చేర్చుటకు EA 194/2022 దాఖలు చేయగా మీకు కోర్టు వారు నోటీసులు జారీ చేసినప్పటికీ మీరు తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు కావున తేది : 17-10-2024 కి వాయిదా అయి ఉన్నది. ఆరోజుఉదయం గం 10.30 నిమిషాలకులకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకో నవలెను లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
ఆళ్ల హరిబాబు
పిటిషనర్ల తరపు న్యాయవాది
ఒంగోలు
సెల్ : **9848510650**

బహిరంగ ప్రకటన

Ch. వెంకటేశ్వర్లు అను నేను A.K.M.R. ఉన్నత పాఠశాల చెరుకూరు, పర్చూరు (మం) బాపట్ల (జిల్లా) నందు గణిత ఉపాధ్యాయునిగా పని చేయుచున్నాను. నేను పాఠశాల యాజమాన్యము మీద గతంలో కొన్ని తప్పుడు ఆరోపణలు చేసిఉన్నాను. అందుకు నన్ను పెద్ద మనస్సుతో క్షమించ మని కోరుతున్నాను. భవిష్యత్తులో ఇటువంటి పొర పాట్లు జరగవని విన్నవించుకుంటున్నాను.

ఇట్లు
Ch.వెంకటేశ్వర్లు
A.K.M.R High School
చెరుకూరు.

పదవ తరగతి ధ్రువ పత్రము పోయినది

బాపట్ల జిల్లా చందలూరు గ్రామాని కి చెందిన బొందు శేషకుమారి W/o దేవనందం కు చెందిన10వతరగతి ధృవపత్రము ఇటీవల చందలూరు మాఇంటి నుండి అద్దంకి వెళ్తున్న సందర్భ ముగా మార్గ మధ్యంలో పోయినవి. 2001-2002 విద్యా సంవత్సరంలో చీరాల M.S హైస్కూల్ ఆర్కే పురం చదువుకున్న నాకు చెందిన బేరింగ్ రోల్ నెంబర్ :1024024 గల ధృవపత్రము దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
బొందు శేష కుమారి
w/o దేవానందం
చందలూరు గ్రామం
జే.పంగులూరు మండలం
బాపట్ల జిల్లా
సెల్: **9963290390**

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, దొడ్డవరప్పాడు గ్రామ కాపురస్తురాలు కుమ్మరి విజయ కుమార్ భార్య సువార్త గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని నా క్లయింటు 2009వ సం.ములో ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, గుండువారి లక్ష్మీపురం కాపురస్తుడైన గుండు లక్ష్మీకాంతయ్య గారి కుమారుడు గుండు ఉగ్రయ్య వద్ద Oral Purchase చేసియున్నాడు. సదరు ఆస్థి ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, గోనుగుంట గ్రామ సర్వే నెం.1089/4ఎసి లో య.5-50 సెంట్ల వ్యవసాయ భూమి అయి వున్నది. సదరు భూమి 2009 సం.ము నుండి నా క్లయింటు స్వాధీనానుభవంలో ఉండియున్నది. ఈ ఆస్థి పై నా క్లయింటుకు సర్వసంపూర్ణ హక్కులు కలవు. కావున ఎవరైనా నా క్లయింటుకు తెలియకుండా సదరు ఆస్థి పై ఏవిధమైన విక్రయ స్వాధీన పత్రములు గాని, అగ్రిమెంట్లు గాని చేసుకొనిన యెడల అవి నా క్లయింటును బద్ధ పరచవు. సదరు భూమి మీద ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు వారం రోజుల లోపు తెలియజేయవలయును లేని యెడల తదుపరి నా క్లయింటు జరుపు చర్యలకు బాధ్యత వహించగలరు.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, గోనుగుంట గ్రామ సర్వే నెం.1089/4ఎసిలో య.5-50 సెంట్ల మెట్ట భూమికి హద్దులు :-
తూర్పు : గొర్రెముచ్చు ముసలయ్య గారి భూమి
దక్షిణం : గంగుల మాలకొండయ్య గారి భూమి
పడమర : దాసరి అంజయ్య గారి భూమి
ఉత్తరం : పూనాటి లక్ష్మీనారాయణ గారి భూమి
యీ హద్దులలోని విస్తీర్ణం య.5-50 సెంట్ల మెట్ట భూమి.

ఇట్లు
సుంకర వెంకట రంగయ్య,
అడ్వకేటు, గోల్డెన్ టవర్స్,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.
సెల్ : **9949535789.**

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

ఓ.ఎస్.151/2024

బత్తుల రంగయ్య ...... వాది
వర్సెస్
నాగం కోటయ్య ....ప్రతివాది
టు,
నాగం కోటయ్య, తండ్రి: సాంబయ్య
వయసు: 70 సంll, జగన్నాధపురం గ్రామం
తర్లుపాడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదిపైన దావా దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు దావా సమనులు పంపిననూ తీసుకొనకుండా కాలాయాపన చేసియున్నారు. కావున కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా దావా సమను జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల వాయిదా 04-10-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల నీపరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: **04-10-2024**

గెల్లి చౌడేశ్వరరావు
అడ్వకేట్, మార్కాపురం.

వేలం ప్రకటన

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.162/2019
IN
O.S.No.350/2014

షేక్. రజియా బేగం ... పిటీషనర్/వాది
వర్సెస్
షేక్ హుస్సేన్ షరీఫ్ మరియు ఇతరులు
... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై నెంబరులోని ఈ దిగువ చూపబడిన షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలం వేయుటకు గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, దరిశి వారు నన్ను అడ్వకేట్/కమిషనర్ గా నియమించి యున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా పిటిషన్ షెడ్యూలు ఆస్తిని తే: 09-10-2024న ఉదయం గం.11.00 లకు పొదిలి గ్రామంలోని పిటిషన్ షెడ్యూల్ ఆస్తి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును. కావున సదరు బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు తే:09-10-2024 న ఉదయం గం:11-00 లకు పిటిషన్ షెడ్యూలు ఆస్తి వద్దకు హాజరై బహిరంగ వేలంలో పాల్గొనవలసి నదిగా యావన్మంది ప్రజానీకానికి ఈ వేలం ప్రకటన ద్వారా తెలియజేయుటమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, పొదిలి గ్రామం, సర్వే నెంబర్ 210/2, ఇంటి నెం.10-15 దగ్గర, విస్తీర్ణం సుమారు ఎ.0-06 సెంట్లు ఖాళీ స్థలం అందులో కొంత భాగంలో నిర్మించిన సిమెంటు రేకుల షెడ్డు ఇంటికి హద్దులు:
తూర్పు: రోడ్డు
దక్షిణం: రోడ్డు
పడమర: మహబూబి ఆమ్మిన స్థలము
ఉత్తరం: సర్వే నెంబర్ 209 లోని స్థలం.
తూ -ప: 60 అడుగులు, ఉ -ద,42అడుగులు
అమీన విలువ:6,00,000/-
సబ్ రిజిస్ట్రార్ విలువ: 17,05,110/-

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
M. రవీంద్రబాబు,
అడ్వకేట్/కమీషనర్,
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ నెం : **7396578645**

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

O.S.No : 46/2024

Between:-
మద్దినేని బుల్లెమ్మ. @ బుల్లిమ్మ .... వాది
V/s
కోట శ్రీదేవి. వగైరాలు ....ప్రతివాదులు
To
D2) కోట కనత్కర్ సాయి,
S/o లేటు శ్రీనివాస రావు.
R/o తిమిడితపాడు గ్రామం,
కారంచేడు మండలం, పర్చూరు D.M.C.
D3) కోట హేమంత్ సాయి,
S/o లేటు శ్రీనివాస రావు.
R/o తిమిడితపాడు గ్రామం, కారంచేడు మండలం.
పర్చూరు D.M.C.

పై కోర్ట్ నందు వాది ప్లయింటు పరిహారం నిమిత్తం, మీ పై దావా దాఖలు చేయగా, సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం, వాయిదా ది.14-10-2024. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.14-10-2024 న ఉదయం గం. 10.30 ని. కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియ చేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ: 14-10-2024.
పర్చూరు
తేదీ :14-09-2024.

ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
వాది తరపు అడ్వొకెట్స్, పర్చూరు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో

E.P. No :14/2021
in
O.S.No :174/2019

Between:-
పోతిని వెంకన్నచౌదరి .....డి.హెచ్.ఆర్/ పిటిషనరు
And
పుచ్చకాయల లక్ష్మీనారాయణ
.....జె.డి.ఆర్/ రెస్పాండెంట్

పైన నెంబర్ అమలు పిటిషనులో ఈ దిగువ తెలిపిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పైకోర్ట్ వారి ద్వారా, పైకోర్ట్‌లో ది.21-10-2024 తేదీన ఉదయం గం. 10.30.ని.లగయాత్తు బహిరంగ వేలం వేయ బడునని, ఇందుమూలముగా తెలియ జేయుట మైనది. కావున వేలం పాటలో పాల్గొనుదలచిన పాట దారులు హాజరు అయి పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్ :

ప్రకాశం జిల్లా - చీరాల S.R.O- కారంచేడు మండలం కారంచేడు గ్రామం సర్వే నెంబర్ -969 - డోర్ నెంబరు 12-31 -అస్సెస్మెంట్ NO.1196 - ఆర్.సి.సి రూఫ్ రెసిడెన్షియల్ హౌస్ మరియు కాలి ప్రదేశము - మొత్తం విస్తీర్ణం 64 చ గజాలు (12 బార గుంటలు) కు హద్దులు :-
తూర్పు : జాయింటు నడక దారి.
దక్షిణం : పుచ్చకాయల శ్రీనివాసరావు.
పడమర : దగ్గుబాటి రమాదేవి.
ఉత్తరం : పుచ్చకాయల బాలయ్య.
D.Hr. విలువ రూ. 1,00,000/-
అమీనా విలువ రూ 200000/-
వేలం తేదీ : 21-10-2024
ఫర్దర్ హియరింగ్ : 28-10-2024
పర్చూరు.
ది.17-09-2024

// కోర్ట్ వారి ఉత్తరువులమేరకు //

ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి
D.Hr. తరపు అడ్వొకేట్స్
పర్చూరు

ఒరిజినల్ డాకుమెంట్స్ పోయినవి

బాపట్ల జిల్లా, జె.పంగులూరు మండలం కోటపాడు గ్రామానికి చెందిన గోరంట్ల నాగేశ్వరావు తండ్రి వెంకట సుబ్బయ్యకు చెందిన సర్వే నెం 238,239 లోని 20 సెంట్లు తాలూకు భూమికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం 1457/1981 పోయినది. జిరాక్స్ ల నిమిత్తం 09/9/24 సోమవారం కోటపాడు నుండి పంగులూరుకు బైక్‌పై వెళుతుండగా సదరు డాక్యుమెంట్ గల ఫైల్ పోయింది. దొరికిన వారు దిగువ చిరునామా కు తెలియ జేయగలరు.

ఇట్లు
గోరంట్ల నాగేశ్వరావు
తండ్రి వెంకట సుబ్బయ్య
కోటపాడు గ్రామం,
జె పంగులూరు (మం), బాపట్ల జిల్లా
సెల్ : **80743 65366**

నోటీసు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No : 603/2023
I. A No : 604/2023
I. A No: 605/ 2023
IN
O.S. No: 385/2022

Between:
రేగుల అంజయ్య ...... పిటీషనరు/ వాది
Vs
ఇడపలపాటి వెంకట సుబ్బారావు (Died)
యల్ ఆర్స్ ఇడపలపాటి నాగేంద్రమ్మ వగైరాలు
.... రెస్పాండెంట్లు 1వ ప్రతివాది మరియు ప్రపోజ్ డ్ ప్రతివాదులు 2 to 5

To
1. ఇడపలపాటి భార్గవి W/o లేటు వెంకటేశ్వర్లు
2. ఇడపలపాటి మౌనిక D/o లేటు వెంకట సుబ్బారావు
3. ఇడపలపాటి కార్తీక్ S/o లేటు వెంకట సుబ్బారావు రెస్పాండెంట్లు 3 to 5
(ప్రపోజ్ డ్ ప్రతివాదులు 3 to 5)

పై అందరి చిరునామా
మేదరమెట్ల గ్రామం మరియు పోస్టు,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావాపరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో 1 వ ప్రతివాదిగా చూపబడిన ఇడపలపాటి వెంకట సుబ్బారావు దావా పెండింగులో యుండగా చనిపోయినందున ఆయనకి కుమార్తెలు, కొడుకు/ వారసులు అయిన మిమ్ములను మీ తల్లియగు 2 వ రెస్పాండెటును I.A.No : 605/2023 నంబరున Order 22 Rule 4 C.P.C ప్రకారం చనిపోయిన1వ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈ నెంబరు పిటీషనులో 3 to 5 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు అటులనే I.A.No: 604/2023 నంబరున Order 22 Rule 9 C.P.C ప్రకారం చనిపోయిన 1వ ప్రతివాది తాలూకు వారసులను ఈ దావాలో చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించిన ఎబెట్ మెంట్ ఆర్డర్ ను సెట్ - ఎసైడ్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన పిటీషనులో 3 to 5 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు మరియు I.A.No: 603/2023 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డరు ను సెట్ - ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటీషనులో జరిగిన అ లస్యమును మన్నించమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ నంబరు పిటిషనులోను 3 to 5 రెస్పాండెంట్లుగా చూపబడిన మీకు ఇందు గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల తేది 04-10-2024 న ఉదయం 10.30 ని.లకు వాయిదా వేసి యున్నందున పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
తేది :20-09-2024

ఇట్లు
పంచాగ్నుల రమేష్
అడ్వకేట్,
అద్దంకి బాపట్ల జిల్లా.
సెల్ నెం : **9948788290**

అధికారుల అలసత్వం.. రైతులకు శాపం

- అక్రమాలు వెలికి తీయాలని గ్రామస్థుల ఫిర్యాదు
- వెబ్‌ల్యాండ్‌ని క్లోజ్ చేసిన అధికారులు
- లోన్లు రెన్యువల్ కాక, కొత్త లోన్లు రాక రైతుల అవస్థలు

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్

రెవిన్యూ అధికారుల కక్కుర్తి అన్నదాతలకు శాపంగా మారింది. అసైన్మెంట్ కమిటీ లేకుండా, భూమిని సబ్ డివిజన్ చేయకుండా అనర్హులకు భూములను పంపిణీ చేశారు. అక్రమాలను వెలికి తీయాలంటూ ఫిర్యాదు చేసిన రైతులకు ఉన్నతాధికారులు జలక్ ఇచ్చారు. అక్రమాలను వెలికితీయక పోగా ఆ గ్రామ వెబ్‌ల్యాండ్‌ను ఆన్‌లైన్ నుంచి తొలగించారు. దీంతో 1బి, అడంగల్‌లు పొందే అవకాశం లేకుండా పోయింది. రుణాలను రెన్యువల్ చేయాలంటూ బ్యాంకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు. రెన్యువల్ చేసే అవకాశం లేక రైతులు అవస్థలు పడుతున్నారు.

మండలంలోని రేగులచెలక రెవెన్యూలో సర్వే నెంబర్ 118, 224, 228, 245, 250, 263, 267 లలో ఉన్న అసైన్‌మెంటు భూమి, వాగు పోరంబోకు, పశువుల బీడు భూమిలో గత వైసిపి ప్రభుత్వంలో అనర్హులకు పట్టాలు ఇచ్చారు. దీనిని గుర్తించిన గ్రామస్థులు 2020లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అక్రమ పట్టాలన్నింటినీ అప్పట్లో రద్దు చేశారు. అయితే అదే సర్వే నెంబర్లలో ఉన్న అదే భూమిని వేరే వారికి మరోసారి అక్రమంగా పట్టాలు ఇచ్చి మండల రెవెన్యూ అధికారులు తమ చేతివాటం చూపించారు. సర్పంచ్ బత్తుల కృష్ణవేణి, రమణయ్య ఆధ్వర్యంలో రైతులు మరోసారి ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌లకు ఫిర్యాదు చేశారు. దీంతో గ్రామంలో సభ పెట్టిన రెవిన్యూ అధికారులు అక్రమాలు చోటుచేసుకున్నట్లు గుర్తించారు. పూర్తిస్థాయిలో విచారణ చేయాల్సి ఉందని ఆ గ్రామ రెవెన్యూ వెబ్‌ల్యాండ్ మొత్తం క్లోజ్ చేశారు. దీంతో క్రాప్‌లోన్ తీసుకున్న రైతులు రెన్యువల్ చేసే అవకాశం లేక, కొత్తగా క్రాప్‌లోన్ తీసుకోవాలనుకున్న రైతులు లోన్ తీసుకునే అవకాశం లేక ఇబ్బందులు పడుతున్నారు.

వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించాలని కోరుతున్న రైతులు

వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించాలని కోరుతూ సర్పంచి రైతులు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నా స్పందన లేకుండా పోయింది. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలు జరిగిన సర్వే నెంబర్లను కాకుండా రెవెన్యూ రికార్డు మొత్తాన్ని క్లోజ్ చేయడంపై రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించాలి

- బత్తుల రమణయ్య, టిడిపి నాయకుడు, రేగులచెలక

మా రెవెన్యూలో కొన్ని సర్వే నెంబర్లలో అక్రమాలు జరిగాయి. అక్రమ పట్టాలు రద్దుచేసి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరితే వెబ్‌ల్యాండ్ మొత్తం క్లోజ్ చేశారు. అక్రమాలు జరిగిన సర్వే నెంబర్లను కాకుండా మొత్తం వెబ్ ల్యాండ్‌ను ఎందుకు క్లోజ్ చేసారో అర్థం కావడం లేదు.

ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చినా పట్టించుకోలేదు

వెబ్‌ల్యాండ్‌ను పునరుద్ధరించి రైతుల ఇబ్బందులు తీర్చాలని ఎన్ని సార్లు అర్జీలు ఇచ్చినా పట్టించుకోవడం లేదు. తహశీల్దార్, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ అందరికీ అర్జీలు ఇచ్చాము. వెంటనే వెబ్ ల్యాండ్‌ను పునరుద్ధరించి సమస్యను తీర్చాలి.

- బత్తుల కృష్ణకుమారి, సర్పంచ్, రేగులచెలక

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కనిగిరి

మృతి చెందిన మాలకొండయ్య

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం కనిగిరి మండలం ఎన్.గొల్లపల్లి గ్రామ సచివాలయం సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. నేలటూరి గొల్లపల్లి గ్రామానికి చెందిన దాసరి మాలకొండయ్య (44) తనకు చెందిన గొర్రెల దొడ్డి వద్ద పని ముగించుకుని ఇంటికి వచ్చే క్రమంలో సచివాలయం సమీపంలో ఉన్న బోరు మోటర్ వద్దకు వెళ్లి కాళ్లు కడుక్కుందామని మోటర్ ఆన్ చేయగా నీరు రాలేదు. మోటార్‌కు సప్లై వచ్చే సర్వీస్ వైరు తెగిపడి ఉండటంతో జాయింట్ చేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు దాసరి మహేంద్ర ఫిర్యాదు మేరకు కనిగిరి ఎస్సై టి.శ్రీరాం సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

తూర్పునాయుడుపాలెంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి స్వామి

నేడు విద్యుత్ సబ్‌స్టేషన్‌కి భూమిపూజ

ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం వేగవంతం చేయాలని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండలంలోని తూర్పునాయుడుపాలెంలో రూ.4.50 కోట్లతో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌కి మంత్రి డాక్టర్ డోలా వీరాంజనేయ స్వామి భూమి పూజ చేయనున్నారు. శనివారం విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించనున్న ప్రదేశాన్ని మంత్రి స్వామి పరిశీలించారు. వీరి వెంట విద్యుత్ డిఇ శ్రీనివాసులు, ఎడి మోహనరావు, విద్యుత్ ఎఇ చంద్రశేఖరరావు, కాంట్రాక్టర్ మాధవ పాల్గొన్నారు.

టంగుటూరు మండలం మల్లవరప్పాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి యన్.టి.రామారావు, కీర్తిశేషులు మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయుల విగ్రహాలను ఆదివారం ప్రారంభించనున్న సందర్భంగా శనివారం మంత్రి డాక్టర్ స్వామి ఏర్పాట్లు పరిశీలించారు.

మైక్‌సెట్‌ను అందజేస్తున్న మన్నం నాగరాజు

హైస్కూల్‌కు మైక్‌సెట్ బహూకరణ

ప్రజాశక్తి - సంతనూతలపాడు

మండలంలోని మైనంపాడు ఉన్నత పాఠశాలకు చీమకుర్తి రోటరీ క్లబ్ సభ్యులు మన్నం నాగరాజు శనివారం మైక్‌సెట్‌ని బహూకరించారు. ఈ సందర్భంగా శుభతిథి బోజన్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు ఫలహారాలను అందజేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దాతకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కె.రామకృష్ణ, కె.సుధాకర్, ఎం.చలమయ్య, వై.సురేష్, విద్యా కమిటీ చైర్మన్ ఎ.బ్రహ్మయ్య, గ్రామ ఉపసర్పంచ్ గుండవరపు సుబ్బారావు, కార్యదర్శి దారా వెంకట్రావు, హైస్కూల్ హెచ్‌ఎం డివిఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిళ్ల దొంగలు అరెస్టు

ఐదు బైక్‌లు స్వాధీనం, పరారీలో మరో ముగ్గురు

ప్రజాశక్తి-మార్కాపురం

మోటార్ సైకిళ్లను చోరీ చేసి వాటిని అమ్ముకొని వచ్చిన నగదుతో జల్సాలు చేస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కా పురం డిఎస్‌పి యు.నాగరాజు వివరాలు వెల్లడించారు. గత నెల 31న కంభం, గిద్దలూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో, ఈ నెల 12న చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో, 14వ తేదీన మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో, 16న కొనకనమిట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు కేసులు నమోదయ్యాయి. మోటార్ సైకిళ్ళ చోరీలపై వస్తున్న ఫిర్యాదులపై పోలీసులు దృష్టి సారించారు. ఈ క్రమంలో మార్కాపురం పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబుకు శనివారం అందిన సమాచారం మేరకు పట్టణ పరిధిలోని నాగులవరం రోడ్డులో నాగార్జునరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఉన్న రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నేరం అంగీకరించిన నాగార్జునరెడ్డి తన స్నేహితుల గురించి సమాచారం ఇచ్చాడు. తిరుమలకొండ ప్రేమ్‌కుమార్, వగరుల దుర్గాప్రసాద్‌లను కూడా పట్టుకొని వారి నుండీ మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీరి స్నేహితుడు

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి నాగరాజు

షేక్ మజీద్, షణ్ముఖ, శివలు పారిపోయారు. దొరికిన ముగ్గురు నిందితులను అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించారు. పరారీలో ఉన్న ముగ్గురినీ త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన మార్కాపురం సిఐ పి.సుబ్బారావు, మార్కాపురం పట్టణ ఎస్ఐలు ఎం.సైదుబాబు, డాక్టర్ ఎం.రాజమోహన్‌రావు, కానిస్టే బుళ్లు తుర్రా వీరభద్రుడు, షేక్ షరీఫ్, డి.కోటి నాయక్‌లను జిల్లా ఎస్‌పి ఎఆర్ దామోదర్ అభినందించారు. ఈ సందర్భంగా క్యాష్ రివార్డులను మార్కాపురం డిఎస్‌పి నాగరాజు అందించారు. విలేకరుల సమావేశంలో సిఐ సుబ్బారావు, ఎస్ఐలు సైదుబాబు, డాక్టర్ రాజమోహన్‌రావులు పాల్గొన్నారు.

బాలినేని శ్రీనివాసరెడ్డిని సత్కరిస్తున్న ఎంఎన్ రెడ్డి

బాలినేనితోనే మా పయనం

మాజీ డిఆర్‌డియుసిసి మెంబర్ ఎం.ఎన్.రెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపికి రాజీనామా చేసి త్వరలో జనసేన పార్టీలో చేరబోతున్న నేపథ్యంలో మార్కాపురం ప్రాంతానికి చెందిన మాజీ డిఆర్‌డియుసి మెంబర్, సినీ నటుడు ఎంఎన్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్న బాలినేనిని శుక్రవారం రాత్రి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్.ఎన్ రెడ్డి బాలినేనితో మాట్లాడారు. మీరు ఎక్కడ ఉన్నా! ఏ పార్టీలో ఉన్నా... మీ వెంటే నడుస్తామని ఎంఎన్ రెడ్డి చెప్పారు. బాలినేని కూడా సానుకూలంగా స్పందించారు. మీ లాంటి వారి అండాదండా అవసరమన్నారు. కలిసికట్టుగా జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నడిచి పార్టీకి, అధినేతకు మంచి పేరు తీసుకువద్దామని తెలిపారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డిని శాలువాతో ఎమ్.ఎన్.రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్వర్, క్రాంతి, సత్య, శ్రీనివాసరెడ్డి, కళ్ళు గురవయ్య, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, రైతులు

కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఉప్పుగుండూరు సచివాలయ కార్యదర్శికి కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆసంఘం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెట్టుబడి సాయంగా రూ.20 వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీఇచ్చారని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడునెలలు దాటినా పెట్టుబడి కోసం బ్యాంకులు, ప్రయివేట్ వ్యక్తుల వద్దకు పరుగులు తీస్తున్నారని తెలిపారు. తుపానుకు నష్టపోయిన రైతులకు నేటికీ బీమా పరిహారం అందలేదన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో సున్నావడ్డీ కానీ, పావలా వడ్డీకీ గాని రైతులకు రుణాలు ఇవ్వలేదన్నారు. వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించేందుకు తీసుకువచ్చిన 22 జీవోను రద్దు చేయాలన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా కౌలురైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. పెట్టుబడి సాయం రూ.20 వేలు వెంటనే అందచేయాలని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలని కోరుతూ రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఉద్యమంలో రైతులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘాల నాయకులు జె.జయంతిబాబు, జి.బసవపున్నయ్య, టి.శ్రీకాంత్, కాకాని సుబ్బారావు, రైతులు గోగినేని నాగేశ్వరరావు, గుమ్మడి శ్రీను, బెల్లం నాగేశ్వరావు, బెల్లం రవీంద్రబాబు, మిండాల ఆంజనేయులు, కె.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

IN THE DEBT RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM.
M.A.NO: 76/2022 IN S.A.NO: 197 OF 2021

Between:
Bhapanapalli Venkateswara Rao .....Applicant

And:
1. Indian Overseas Bank, represented by its Authorised officer Ongole, Prakasham District. .....Respondent No.1 / Bank
2. Alla Sambasiva Rao, D.No. 31-4-82, Godugu palem, Ongole, Prakasham District .....Respondent No.5 / Auction Purchaser

NOTICE TO 5th RESPONDENT

1. Whereas the above named applicant has filed the above S.A. NO:197 OF 2021 under Sec.17 of SARFAESI Act and the M.A.No: 76 of 2022 before the Honorable Debt Recovery Tribunal, Visakhapatnam.
2. Whereas the 5th respondent herein is requested to take notice that the said M.A.No: 76 of 2022 will be taken up for hearing by the Tribunal at 10:30 a.m. on 08/10/2024.
3. You are hereby required to appear in person or by a Pleader/Advocate duly instructed, as the case may be at the aforesaid time and place. If you do not appear on the date of hearing, the application shall be decided in your absence.

N.RAMESH BABU
ADVOCATE FOR THE APPLICANT

పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లు

క్రాప గ్రామంలో మాట్లాడుతున్న నక్క ఆనందబాబు

కస్వాపురంలో ప్రభుత్వ పాలనపై ప్రచారం

ప్రజాశక్తి- కొల్లూరు

మండలం క్రాప గ్రామంలో ప్రభుత్వం వంద రోజులు పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో శాసన సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడారు. 100రోజులు పాలనలో 100కుపైగా అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి మంచి ప్రభుత్వం అనిపించుకుంటున్నామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రూ.11లక్షల కోట్లు అప్పులు మిగిల్చిన ఈ ప్రభుత్వం అభివృద్ధిని ముందుకు తీసుకెళుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4వేలకు పెన్షన్ పెంచి ఇచ్చిన మాట ప్రకారం ఆ మూడు నెలలు కలిపి రూ.7వేలు ఇచ్చినట్లు తెలిపారు. కనీసం అవగాహన లేకుండా జగన్ ఇసుక పాలసీ పెట్టి రూ.50వేల కోట్లు దోచేశారని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉచిత ఇసుక ఇస్తున్నామని అన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, జనసేన ఇన్చార్జి రాజేష్, క్రాప గోపయ్య, స్పెషలాఫీసర్ పిచ్చిరెడ్డి, ఎంపీడీఒ ఐ సత్యనారాయణ, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, ఏపిఎం రాము పాల్గొన్నారు.

పంగులూరు: రాష్ట్ర వ్యాప్తంగా పేదల ఆకలి తీర్చడం కోసం రూ.5లకే భోజనం అందించేందుకు అన్నా క్యాంటీన్లను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపిడిఒ బి రామాంజనేయులు అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' అనటానికి ఒక అన్నా క్యాంటీన్లే నిదర్శనమని అన్నారు. మండలంలోని కస్వాపురం, రేణింగవరం గ్రామాల్లో శనివారం జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతలను ఆదుకుంటున్నారని చెప్పారు. కశ్యపురం సర్పంచ్ దూళిపాళ్ల వెంకటరావు మాట్లాడుతూ ఒకేసారి పెన్షన్ రూ.వెయ్యి పెంచి రూ.4వేలు చొప్పున అందిస్తుందని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేస్తారని చెప్పారు. అనంతరం గ్రామంలో ప్రతి ఇంటికి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అంటించి, కరపత్రాలను అందజేశారు. కస్వాపురం గ్రామానికి చెందిన ధూళిపాళ్ల నారాయణస్వామి, ధూళిపాళ్ల చిరంజీవి, వెలిది నాగరాజు, దూళిపాళ్ల కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ప్రసన్నాంజనేయులు, చింతల శేషగిరి రావు, దూళిపాళ్ల రాజేష్, తెలగ తోటి సాయి పాల్గొన్నారు.

వేటపాలెం: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. 'ఇది మంచి ప్రభుత్వం' 2వ రోజు చల్లారెడ్డిపాలెంలో నిర్వహించారు. 100రోజుల ఎన్డీఏ పాలనలో సీఎం చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత 'ఇది మంచి ప్రభుత్వమని అనిపించుకుంటున్నట్లు తెలిపారు. రూ.4వేలు వృద్ధాప్య, రూ.6వేలు వికలాంగ పెన్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, మెగాడీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో పనిచేసినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారి స్వర్ణ శేషయ్య, ఎంపిడిఒ శర్మ, ఎంఈఓ జె సుబ్బయ్య, నాయకులు డాక్టర్ సజ్జ హేమలత, కీర్తి వెంకట్రావు, గవిని వెంకట్రావు పాల్గొన్నారు.

కర్లపాలెం: ప్రజలకు స్వేచ్ఛాయుత పాలన అందిస్తూ తమ ప్రభుత్వం ప్రజల చేత మంచి ప్రభుత్వమని ప్రశంసలు అందుకుంటుందని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. అన్నా క్యాంటీన్ల ప్రారంభం, మెగా డిఎస్సి, పెన్షన్ పెంపు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు వంటి ప్రజోపయోగ పనులు చేశామన్నారు. కర్లపాలెంలో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఆర్డీఒ జి రవీందర్, డిపిఒ రవికుమార్, తహశీల్దారు వెంకటరత్నం, ఎంపిడిఒ ఎలీష బాబు, సర్పంచ్ నక్క లలిత కుమారి, జడ్పిటిసి వేణుగోపాలరెడ్డి, జనసేన శివన్నారాయణ, నక్కల వెంకటస్వామి, భూపతిరావు, మాజీ ఎంపిటీసీ షేక్ బాజీ, ఉప సర్పంచ్ పఠాన్ పాల్గొన్నారు.

వేటపాలెం సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగేశన నరేంద్ర వర్మ

చికిత్స పొందుతున్న ధర్మవరం గ్రామస్తులకు పరామర్శ

మంత్రి గొట్టిపాటి పరామర్శ

ప్రజాశక్తి - అద్దంకి

వైసిపి మూకల దాడిలో తీవ్రంగా గాయపడి ఒంగోలుకిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన టిడిపి సానుభూతి పరులు యోగేశ్వరరావు, సుబ్బారావు, దేవదాసు, శ్రీను, లక్ష్మీనారాయణను మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న మండలంలోని ధర్మవరంలో టిడిపి సానుభూతి పరులు వినాయక నిమజ్జనం ఊరేగింపుగా వెళుతున్న సమయంలో పథకం ప్రకారం మాటువేసి విద్యుత్తు నిలిపేసి ముందుగానే సిద్ధం చేసుకున్న రాళ్ళు, కర్రలతో వైసిపి మూకలు మూకుమ్మడిగా దాడికి పాల్పడటం హేయమైన చర్యని అన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామాలను అభివృద్ధి బాటలో ముందుకు నడిపించామని అన్నారు. వైసీపీ మూకలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా తమ కార్యకర్తలు పూర్తి సంయమనం పాటించాలని శ్రేణులకు తాము సూచించినట్లు తెలిపారు. బాధితులకు అండగా ఉంటానని తెలిపారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి

సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి యద్దనపూడి

మండలంలోని యనమదల గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శనివారం పర్యటించారు. గ్రామంలో రూ.2.80కోట్లతో నూతనంగా నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణానికి సంకుస్థాపన చేశారు. గ్రామంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం సభలో మాట్లాడారు. 100 రోజుల్లో ప్రభుత్వం సంక్షేమ పథకాలు, పెన్షన్, అన్న క్యాంటిన్ పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు. స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివ రావు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. బిసి కాలనీలో నిర్మించనున్న సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ రవీంద్ర, తహశీల్దారు రవి కుమార్, ఎంపిడిఒ కృష్ణ కుమారి, ఇఒఆర్డి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి మోహనరావు, పంచాయతీ కార్యదర్శి రాణి పాల్గొన్నారు.

24 నుండి క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - పర్చూరు

ఈనెల 24నుండి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నిర్దేశించిన కళాశాలల్లో 19ఏళ్లలోపు క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని ఎస్‌జిఎఫ్ కార్యదర్శి ఈదర చింపిరెడ్డి శనివారం తెలిపారు. శింగరాయకొండ ప్రభుత్వ కళాశాల్లో ఈనెల 24, 25తేదీల్లో యోగ, ఫెన్సింగ్, చెస్, బాక్సింగ్, జూడో, కరాటే మాల్కం, జిమ్నాస్టిక్స్, బీచ్ వాలీబాల్ పోటీల్లో, కందుకూరు ప్రభుత్వ కళాశాల్లో 26న అథ్లెటిక్స్, 27న హాకీ, హ్యాండ్ బాల్, 28న క్రికెట్ పోటీల్లో, ఒంగోలు ఎబిఎం కళాశాల్లో ఈనెల 27న మోడరన్ పెంటాదిలిన్, రబ్బీ, 28న సాఫ్ట్ బాల్, షుటింగ్ బాల్, 29న బేస్ బాల్, రీజనింగ్ పోటీల్లో ఎంపికలు జరుగుతాయని తెలిపారు. వివరాలకు 9440621579 నెంబరులో సంప్రదించాలని కోరారు.

పర్యావరణ సమతుల్యత కాపాడుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం

పర్యావరణ సమతుల్యత సమిష్టిగా కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య అన్నారు. మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో పొట్టి సుబ్బయ్యపాలెంలో స్వచ్ఛ సాగర్, సురక్షిత్ సాగర్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మానవాళి మనుగడకు ఆరోగ్యకరమైన సముద్రం అవసరమనే వాస్తవాన్ని ప్రజలు తరచుగా గుర్తుంచుకోవాలని అన్నారు. పర్యావరణ సమతుల్యత కాపాడుకోవడంలో సముద్ర జీవులు సహాయ పడతాయని అన్నారు. బీచ్ సందర్శకులు ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాల్లో వేయకూడదని అన్నారు. పరిశ్రమలు, డీప్ సీ షిప్‌ల ద్వారా వ్యర్థాలు వదులుతున్నారని అన్నారు. సముద్ర కాలుష్యం మనకే కాదు ప్రపంచం మొత్తానికి ఆందోళన కలిగించే అంశమన్నారు. ఈ నీలి గ్రహంపై మన జాతుల భవిష్యత్తు మన మహాసముద్రాలు వాటి పరిసరాలను ఎలా చూసుకుంటాం అనే దానిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ భీమయ్య, మత్స్యశాఖ ఎడి కృష్ణ కిషోర్, ఎంపిడిఒ శర్మ, ఎఒ ఐ కాశీ విశ్వనాథం, మత్స్యకార సంఘాల నాయకుడు కొండూరు అంజయ్య పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

పంగులూరులో విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

వరద బాధితుల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పంగులూరు

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయవాడ తోపాటు చుట్టుపక్కల ప్రాంతాలు వాన నీటితో ముంపుకు గురై అక్కడున్న ప్రజలు తీవ్ర కష్టాల పాలయ్యారు. మండల కేంద్రమైన పంగులూరు గ్రామానికి చెందిన తాళ్ళూరి రామాంజనేయులు తమ మిత్రులతో కలిసి 4రోజులు పాటు పంగులూరు గ్రామంలో పర్యటించి రూ.1.10 లక్షల నగదు సేకరించారు. ఆ వచ్చిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి డీడీ రూపంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు అందజేశారు. కార్యక్రమములో బాచిన శ్రీనివాసరావు (దేవుడు శ్రీను), వడ్డెంపూడి హనుమంతరావు, పఠాన్ అబ్దుల్ రఫీ, సర్వన సుబ్బారావు, చిలుకూరి మాధవి పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో వెలగపూడి కృష్ణారావు సేవలు ఆదర్శం

ప్రజాశక్తి - నగరం

మాట్లాడుతున్న ఎన్ వెంకటకృష్ణప్రసాద్

వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలల్లో కళాశాల వ్యవస్థాపక కార్యదర్శి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాదెళ్ల వెంకటకృష్ణారావు 28వ వర్ధంతి సందర్భంగా కళాశాలలో స్మారక ఉపన్యాసం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్, ఆర్‌టిఈఐ సొసైటీ ఎన్ వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నాదెళ్ల వెంకటకృష్ణారావు దూరదృష్టి కలవారిని అన్నారు. కళాశాల స్థాపించడంలో వీరి కృషి ఎనలేనిదని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కళాశాలకు కృష్ణారావు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు అందించడం ద్వారా కళాశాల అభివృద్ధి పథంలో ఉన్నదని అన్నారు. ఆయన ప్రోత్సాహం తోనే కళాశాల అభివృద్ధి చెందుతూ ఉన్నదని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ విద్యా భివృద్ధిలోనూ కళాశాల మొదటి స్థానంలో ఉండడంలో ఆయన పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలకు ఎన్నో సేవలు చేసి ఉద్యోగ విరమణ పొందిన అధ్యాపకులైన ఎం పుల్లయ్య, పి జయశీలరావు, ఐ వీరబాబు, వై రాజారాంను సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి వెంకటేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ పి వెంకటనారాయణ, పి శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ ఎ శ్రీనివాసరావు, పి అమరేశ్‌రెడ్డి పాల్గొన్నారు

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి - అద్దంకి

చేతులు పరిశుభ్రతగా ఉంచుకునే అనేక వ్యాధులకు దూరంగా ఉంటారని ఎంపిడిఒ దేవసేన అన్నారు. మండలంలోని బొమ్మనంపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం సిహెచ్‌వి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించారు. విద్యార్థులందరూ ప్రతిరోజూ చక్కగా చేతులు శుభ్రపరుచుకోవాలని చెప్పారు. అలా శుభ్రపరుచుకోవడం ద్వారా ఎటువంటి జబ్బులు రాకుండా వుంటామని తెలిపారు. ఇంట్లో తల్లి, దండ్రులకు, పెద్దలకు చేతులు పరిశుభ్రత అవసరాన్ని వివరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఆశా వర్కర్లు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
ఆదివారం 22 సెప్టెంబర్ 2024

పివిఆర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

పివిఆర్ జీవితం యువతకు ఆదర్శనీయం

సంతాప సభలో పలువురు వక్తలు పిలుపు

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

కార్మిక సంఘం నాయకుడిగా, 40 సంవత్సరాలు పేదల కోసం, కార్మిక వర్గం కోసం అంకితం చేసిన సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పివిఆర్ చౌదరి జీవితం యువతకు ఆదర్శమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో పివిఆర్ చౌదరి సంస్మరణ సభ శనివారం జరిగింది. సభకు సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరు ప్రకాశరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముందుగా పివిఆర్ చౌదరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన జీవించిన చివరి రోజు వరకు నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పనిచేసిన వ్యక్తి పి వి ఆర్ చౌదరి అని తెలిపారు. చౌదరి మరణిస్తే తన కొడుకు మరణించినంత బాధ కలిగిందన్నారు. చౌదరి మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యానని కన్నీటి పర్యంతమయ్యారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలన్నా, కార్మిక సంఘాల కార్యక్రమాలను పివిఆర్ చౌదరి ముందుండేవారన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పివిఆర్ చౌదరి అన్నివేళలా ప్రజల కోసం అందుబాటులో ఉండేవారన్నారు. చౌదరి లేని లోటు సిపిఐ పార్టీకి, ఏఐటియుసికి తీర్చలేనిదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పివిఆర్ చౌదరితో మంచి సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థిగా, యువజన నేతగా, కళాకారుడిగా, కార్మిక పోరాటాలలో ముందుగా తమకు కనిపించే వ్యక్తి పివిఆర్ చౌదరి అని తెలిపారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు ఈదర హరిబాబు, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి స్వామి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణమూర్తి, డిహెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఎం సి వెంకటేశ్వర్లు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే వీరారెడ్డి సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, ఓ పి డి ఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్‌రావు పాల్గొన్నారు.

'శివం'లో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఒంగోలు అన్నవరప్పాడు లోని శివం నిత్యాన్నదాన శరణాలయంలో శనివారం పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు యడ్లపల్లి రాం బ్రహ్మం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం నగరంలోని పి.వి.ఆర్. బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు సైకిళ్లు, వస్త్రాల పంపిణీ జరిగింది. ఆశ్రమంలోని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం శరణాలయంతో పాటు నగరంలోని పలు ప్రదేశాలలో సుమారు 400 మంది అనాథలు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముప్పూరి చలమయ్య, ఒంగోలు నగర అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్వూరి చలమయ్య, కూరాకుల కరుణాకర్‌రెడ్డి, యడ్లపల్లి సురేష్, యలమంచిలి నాగేశ్వరరావు, ఉన్నం మురళి, గుడిపూడి అనిల్, లోకేష్ ఎం చౌదరి, నాగరాజు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో చేరుతున్నా..

- రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ - 26న పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న రవిశంకర్

జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు, వారి రాజకీయ పరిణితి, దాతృత్వ గుణాలు నచ్చి ఆ పార్టీలో చేరటానికి నిర్ణయించుకున్నట్లు రవిశంకర్ గ్రూపు అధినేత కంది రవిశంకర్ తెలిపారు. ఒంగోలు రవిప్రియా మాల్‌లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో కంది రవిశంకర్ మాట్లాడారు. జనసేన పార్టీ ఆశయాలు నచ్చి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను శనివారం కలిశామన్నారు. జనసేన పార్టీలో చేరటానికి నిర్ణయించుకొని తన అభిప్రాయాన్ని తెలియజేశామన్నారు. పవన్‌కళ్యాణ్‌తో కలసి జనసేన పార్టీలో తాను ప్రయాణించటానికి ఆయన ఒప్పుకున్నారన్నారు. పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి తమలాంటి వ్యక్తులను జనసేన పార్టీ బలోపేతానికి అవసరమని సాదరంగా ఆహ్వానించారన్నారు. ఈ నెల 26న తాను, అనుచరులతో కలసి గుంటూరు జిల్లా మంగళగిరిలో పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరుతున్నామన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేయటానికి జిల్లా నాయకులు, కార్యకర్తలు, జన సైనికులను, వీర మహిళలను కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

గురజాడ స్ఫూర్తితో

దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడదాం

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

గురజాడ స్ఫూర్తితో సనాతన సాంప్రదాయాలు, దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడదామని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. సంఘ సంస్కర్త, మహాకవి గురజాడ అప్పారావు 162వ జయంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో శనివారం స్థానిక చైతన్య నగర్‌లో గురజాడ చిత్రపటానికి నివాళులర్పించారు. ముందుగా ఐద్వా సీనియర్ నాయకురాలు బి పెద్ద గోవిందమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కంకణాల రమాదేవి మాట్లాడుతూ తెలుగుభాషను ప్రజా బాషగా మార్చిన ప్రజా కవి గురజాడ అన్నారు. ఆనాడు సమాజంలో ఉన్న సనాతన సాంప్రదాయాలను, వరకట్న దురాచారాన్ని, సతీసహగమనం లాంటి సమస్యలను తన రచనల ద్వారా నాటక రూపంలో ప్రజలను చైతన్య పరిచారన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాలని, వంటగది దాటి బయటకు రావాలని, ఉత్పత్తితో వారు కూడా భాగస్వాములైన నాడే ఈ సమాజం అభివృద్ధి చెందుతుందని చాటి చెప్పారని వివరించారు. స్త్రీలు ఆత్మరక్షణ కోసం యుద్ధ విద్యలు నేర్చుకోవాలని ఆనాడే చెప్పిన గురజాడ వాడుక భాష ప్రచారం చేసేందుకు సాహిత్యాన్ని ఒక సాధనంగా వాడుకున్నారని తెలిపారు. ఆ

గురజాడకు నివాళులర్పిస్తున్న మహిళలు

మహనీయుడు చూపిన బాటలో ఐద్వా పయనిస్తుందని, సమాజంలో ఇంకా వేళ్లూనుకున్న మూఢభావాలకు వ్యతిరేకంగా సాంప్రదాయాల పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేసే మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. కార్యక్రమానికి ఐద్వా నాయకులు ఎస్ ఇంద్రజ్యోతి అధ్యక్షత వహించారు. ఐద్వా నాయకులు కె రాజేశ్వరి, డి మధురవాణి, ఎస్ అనిత, పి శైలజ, డి తిరుపతమ్మ, ఎం నాగమణి, ఏ సుబ్బులు, వై అనిత కుమారి, టి శిరిష, తదితరులు పాల్గొన్నారు.

చెరువుకొమ్ముపాలెంలో 'ఇది మంచి ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు అయిన సందర్భంగా స్థానిక చెరువుకొమ్ముపాలెంలో శనివారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి 100 రోజుల కాలంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇది మంచి ప్రభుత్వం అని ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు బండారు మదన్, కార్పొరేషన్ డిఈఈ పద్మజా తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ నగర్‌లో పర్యటన..

స్థానిక గోపాలనగర్ ఒకటి, రెండు సచివాలయాల పరిధిలో మురుగు కాల్వలు శుభ్రంగా లేవని, మురుగు కాల్వలు తీయడం లేదని స్థానికులు నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావుకు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో కమిషనర్ వెంకటేశ్వరరావు శనివారం ఆప్రాంతంలో పర్యటించారు. కాల్వలు శుభ్రం చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గోపాలనగర్ ఒకటి, రెండు సచివాలయాల శానిటేషన్ సెక్రటరీలు ఎస్‌కె మహ్మద్ ఇబ్రహీం, లలితాబాయి సుగాలికి కమిషనర్ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కాల్వలు ఎందుకు శుభ్రం చేయించలేక పోయారో 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే విధుల నుంచి తొలగిస్తామని ఆప్రాంత శానిటేషన్ మేస్త్రీని కమిషనర్ హెచ్చరించారు. కమిషనర్ వెంట టిడిపి నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, స్థానిక టిడిపి నాయకులు పెండ్యాల రోశయ్య, ఆవుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నీటి పన్నులు వసూలు చేయాలి: కమిషనర్

ఒంగోలు నగరంలో నీటి పన్ను బకాయిలు అధికంగా ఉన్నాయని, నీటి పన్ను వసూలుమీద సచివాయల సిబ్బంది,



ప్రజలకు స్టిక్కర్లు అందజేస్తున్న మేయర్, కమిషనర్

ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది దృష్టిపెట్టి వసూలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సచివాలయ అమినిటీస్ సెక్రటరీలు, కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో శనివారం ఆయన కార్పొరేషన్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కులాయి పన్ను బకాయిలు రూ.8.41 కోట్లు ఉన్నాయని, వీటి వసూళ్లమీద సిబ్బంది దృష్టి పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఇంజనీర్ రహంతు జానీ, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

29వ డివిజన్‌లో..

ఒంగోలు కలెక్టరేట్ : తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం పరిపాలన 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం శనివారం 29వ డివిజన్‌లో చేపట్టారు. 29వ డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర-వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలు, స్టిక్కర్లు అందించారు. కూటమి ప్రభుత్వం 100 రోజులు సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఒ సుభద్ర

చెకుముకి సైన్స్ సంబరాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

డిఇఒ సుభద్ర

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఈ నెల 25న జరగనున్న పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలలో విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి సుభద్ర అన్నారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఈ నెల 25 నుంచి జరగనున్న చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను శనివారం స్థానిక డిఈఓ కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని, సృజనాత్మకతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. జనవిజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.జయప్రకాష్ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా 25వ తేదిన ప్రభుత్వ, ప్రయివేటు ఉన్నత పాఠశాలల్లోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వహించబడుతోందని, ఆయా తరగతల్లో మొదటిస్థానం పొందిన ముగ్గురు విద్యార్థులు ఒక జట్టుగా అక్టోబర్ 1న జరిగే మండల, పట్టణ స్థాయి చెకుముకి సైన్స్ పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటి డిఈఓ సామా సుబ్బారావు, జెవివి నగర అధ్యక్షులు ఎస్‌వి రంగారెడ్డి, నగర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ, ఆర్ నారాయణ పాల్గొన్నారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

వరద బాధితుల కోసం 24న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఈ నెల 24న సాయంత్రం స్థానిక అంబేద్కర్ భవన్‌లో రాష్ట్రస్థాయి కళాకారుల చేత సాంస్కృతిక కళా ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు అఖిల ప్రజా కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోను దుర్గా తెలిపారు. శనివారం స్థానిక ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. విజయవాడ వరదబాధితులను ఆదుకునేందుకు గానూ ప్రజల నుంచి నిధులు సేకరించేందుకు ఈ కళాప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. 24న మధ్యాహ్నం మూడు గంటల నుంచి కర్నూలు రోడ్డు ఫ్లైఓవర్ నుంచి వివిధ కళారూపాలతో అంబేద్కర్ భవన్ వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. సాయంత్రం ఆరు గంటలకు అంబేద్కర్ భవన్‌లో సాంస్కృతిక కార్యక్రమాల బెనిఫిట్ షో ఉంటుందన్నారు. కార్యక్రమాల్లో రాష్ట్ర స్థాయి కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఒంగోలు నగరంలోని కళాకారులు, కళాభిమానులు విరివిగా పాల్గొని కళా ప్రదర్శనలు తిలకించి వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కళాకారులు అంగలకుర్తి ప్రసాద్, దేనువుకొండ సుబ్బయ్య, వేల్పూరి అనంతలక్ష్మి, తాళ్లూరి శ్రీదేవి, యు.లక్ష్మీ తులసి, యు కోటేశ్వరరావు, ఎస్‌కె మాబు, ఇర్మియ, డి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి -రేపల్లె

పట్టణంలోని 6వార్డు వినాయకుడు గుడి వద్ద ఫోకస్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఫోకస్ ఐ కేర్ వ్యవస్థాపకులు కె కిషోర్ బాబు ప్రారంభించారు. 140మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అతి తక్కువ ఖర్చుతో 22మందికి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐ కేర్ వ్యవస్థాపకులు కె కిషోర్ బాబు మాట్లాడుతూ 22మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించామని తెలిపారు. తమ హాస్పిటల్లో ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తామని తెలిపారు. కళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆకు కూరలు, విటమిన్ ఎ, పాలు ఆహారంలో ఎక్కువగా తీసుకోలన్నారు. ల్యాప్ టాప్స్, కంప్యూటర్లు అధికంగా వినియోగించరాదని సూచించారు. కంప్యూటర్ వినియోగం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్య సిబ్బంది వివరించారు. ఖర్చు లేకుండా కంటి ఆరోగ్యాన్ని పరిక్షించుకునే చిట్కాలను వైద్యులు తెలిపారు. శిబిరాన్ని గణేష్ యువత ఆధ్వర్యంలో నిర్వహించారు.

సెయింట్ ఆన్స్ కాలేజీ విద్యార్థులచే స్వచ్ఛత హై సేవ

ఎన్‌సిసి విద్యార్థుల స్వచ్ఛత సేవ

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవ శనివారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణ కాలుష్యం అవుతుందని అన్నారు. వీలైనంత వరకు ప్రతి వ్యక్తి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కళాశాల ప్రాంగణంలో వ్యర్ధంగా పడి ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలు 85కెజిలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేకరించారు. వాటిని రీసైకిలింగ్‌కు పంపించినట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి జ్యోతి స్వరూప్ పర్యవేక్షించారు.

ఇసుకకు పర్మిషన్ ఇప్పించండి

ప్రజాశక్తి - పంగులూరు

ఉచిత ఇసుక అన్నారు. ఇసుక డబ్బులకు కూడా దొరకటం లేదు. సచివాలయంలో ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని అన్నారు. అక్కడికి వెళితే సైట్ ఓపెన్ కావడం లేదని చెబుతున్నారు. ఇసుక ఎలా వస్తుంది. ఏమి చేయాలని పంగులూరు గ్రామానికి చెందిన తలపనేని రామారావు అధికారులను కోరుతున్నాడు. గ్రామంలో తాను నిర్మించుకుంటున్న ఇల్లు ప్రస్తుతం ఇటుక కట్టుబడి పూర్తయిందని తెలిపాడు. ఇక ప్లాస్టింగ్ చేయాల్సి ఉందని, ప్లాస్టింగుకు కడవకుదురు ఇసుక అవసరం ఉందని చెప్పాడు. కడవకుదురు ఇసుక కోసం నెల రోజులపైగా ఎదురు చూస్తున్నానని తెలిపారు. సచివాలయంలో ఆన్లైన్‌లో బుక్ చేసుకోమంటే, 15 రోజుల నుండి సచివాలయం చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. ఆన్లైన్‌లో సైట్ ఓపెన్ కాలేదని తెలిపాడు. ప్రభుత్వం ఉచిత ఇసుక ఇస్తామని గొప్పలు చెబుతుందని, అమలు జరగటం లేదని తెలిపారు. తనతో పాటు మరో ఆరుగురు నిర్మించుకుంటున్నారని తెలిపారు. రాజకీయ కారణాల వల్లనే ఇసుక పంపిణీ ఆగిపోయిందని తెలుస్తుందని అన్నారు. ఇప్పటికైనా స్పందించి ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలని కోరారు. సచివాలయాల్లో బుక్ చేసుకోవడానికి సైట్ ఓపెన్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

కొనసాగుతున్న పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ బాలల హక్కుల కమీషన్ ఆదేశాలను అనుసరించి పౌష్టికాహార మాసోత్సవాలు సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిడిపిఒ ఎ కృష్ణ కుమారి అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ 2018లో రాజస్థాన్లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని చెప్పారు. అప్పటి నుండి ప్రతిఏటా సెప్టెంబర్ 1 నుండి 30వరకు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని వలన పిల్లల ఎదుగుదలకు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. బాల్యం అంగన్వాడి కేంద్రాల్లోప్రారంభమవుతుందని అన్నారు. పిల్లలకు చక్కని ప్రవర్తనతో కూడిన నడవడికను నేర్పించాలని అన్నారు. పౌష్టికాహారంతో కూడిన ఆహారం అందిస్తూ మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడాలని చెప్పారు. బాలింతల్లో రక్తహీనత, పోషకాహార లోపం ప్రధాన సమస్యలుగా ఉన్నదని అన్నారు. రక్తహీనత నుండి బయటపడటానికి అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న బాలమృతం, ఫోర్టీఫైడ్ రైస్, కందిపప్పు, రాగిపిండి, గుడ్లు, పాలు, ఖర్జూరాలు, బెల్లం, వేరుసెనక చిక్కీలు, అటుకులు, ఆకుకూరలతో వండిన కూరలు, పప్పు క్రమం తప్పకుండా అందిచనున్నట్లు తెలిపారు. ఇవి పిల్లల శారీరక

పౌష్టికాహార అవగాహన సభలో మాట్లాడుతున్న బత్తుల పద్మావతి

ఎదుగుదలకు తోడ్పడాలని కోరారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం వలన గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పసిబిడ్డలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని అన్నారు. బాలల హక్కుల గురించి అంగన్‌వాడీ సిబంధి, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంఎస్‌లకు అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపంతో తక్కువ బరువు ఉన్న చిన్నారుల గ్రోత్ మానిటరింగ్ ట్రాకింగ్లో ఐసిడిఎస్ గుర్తించిన పిల్లకు పోషకాలు అందించాలని తల్లిలుకు అవగాహన్న కల్పించారు. అంగన్‌వాడి కార్యకర్తలు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల వంటకాలు, రంగోలి కురగాయలతో ప్రదర్శించిన విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిసింది. స్థానిక భవిత కేంద్రం తనిఖీ చేసి పిల్లల రక్షణకు చూచనలు చేశారు. బాలికల ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య హైస్కూల్ తనిఖీ చేశారు. ఎంఇఒ డి గంగాధర్, డిసిపియు ఎన్ వీరాంజనేయులు, కమిషనర్ సత్యనారాయణ, ఆర్ఐ శంకర్, ఎస్ఐ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

కొల్లూరు : మండలంలోని కోటిపల్లి అంగన్‌వాడి సెంటర్లో శనివారం పౌష్టికాహార మహెూత్సవాల్లో భాగంగా పౌష్టికాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ధోనేపూడి సెక్టర్ సూపర్వైజర్ నాగరాజుకుమారి మాట్లాడుతూ గర్భిణీలకు తక్కువ ఖర్చుతో పోషకాలు ఉన్న ఆహారం ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపీ డివి లలిత కుమారి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట ఆధ్వర్యంలో పల్లికోన సెక్టార్ పరిధిలో పౌష్టికాహార మాసోత్సవం శనివారం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలకు అందించే పౌష్టికాహారం అత్యంత పోషకాలు కలిగి ఉంటుందని అన్నారు. వీటిని తప్పనిసరిగా వినియోగించు కోవాలని అన్నారు. గర్భిణీలు, బాలికలు అధిక పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, పాలు, గుడ్లు, చిరు ధాన్యాలు వంటి ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని వివరించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఫజరల్లీసా, అంగన్‌వాడి కార్యకర్తలు, ఎంపీడీఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీరాల

వరదల సమయంలో పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విజయవాడ వరద బాధితుల సహాయక చర్యల్లో పాల్గొన్న పారిశుధ్య కార్మికులను స్థానిక ఒఎటిలో శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కొండయ్య మాట్లాడుతూ ఊరిని శుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. పారిశుధ్య కార్మికుల కోసం వైద్య శిభిరం నిర్వహించారు. అధికారులు, పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించి అభినందించారు. మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్

పారిశుధ్య కార్మికులను అభినందిస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

చక్రవర్తి, ఐటిసి మేనేజర్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు పొత్తూరి సుబ్బయ్య, సిహెచ్ బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు పాల్గొన్నారు.

ఘనంగా గురజాడ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

స్థానిక శాఖ గ్రంథాలయం నందు గురజాడ అప్పారావు జయంతి వేడుకలను గ్రంథ పాలకులు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గురజాడ అప్పారావు చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని నినదించి, బాల్య వివాహాలు, కన్యాశుల్కం వంటి దురాచారాలను రూపుమాపిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ అప్పారావు అని కొనియాడారు.

యద్దనపూడి : మండల కేంద్రమైన యద్దనపూడి హెచ్‌సి పాఠశాల ఆవరణలో గురజాడ అప్పారావు 162వ జయంతి శనివారం నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. హెచ్ఎం రావి శ్రీనివాసరావు మాట్లాడుతూ అప్పారావు తెలుగును

సంతమాగులూరులో గురజాడ చిత్రపటానికి నివాళి

వాడుక భాషా ప్రాచుర్యానికి కృషి చేశారని తెలిపారు.

భట్టిప్రోలు : సంఘ సంస్కర్త, కవి, నాటక రచయిత గురజాడ అప్పారావు 162వ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక టీఎం రావు ఉన్నత పాఠశాల్లో గురజాడ చిత్రపటానికి ఎంఈఒ నీలం దేవరాజ్ పూలు మాల వేసి నివాళులు అర్పించారు.

వరద బాధితులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక గ్రామంలో 150 కుటుంబాలకు ఈరే మినిస్ట్రీస్ సంస్థ డైరెక్టర్ కె సుధీర్ కుమార్ దుస్తులు, నిత్యవసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కొల్లూరు మండలంలోని తిప్పలకట్ట గ్రామంలో 450 కుటుంబాలకు, పెదలంక గ్రామంలో 250 కుటుంబాలకు దుస్తులు, నిత్యవసర సరుకులు అందజేశామని అన్నారు. లంక గ్రామాల్లో ఇప్పటివరకు అనేక సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. పేద ప్రజలకు సేవ చేయటంలో ఈరే మినిస్ట్రీస్ ముందుంటుందని అన్నారు. వరద ముంపు గురైన లంక గ్రామాల్లో మరి కొన్ని కుటుంబాలకు దుస్తులు, సరుకులు పంపిణీ

బాధితులకు సరుకులు అందజేస్తున్న ఈరే మినిస్ట్రీస్

చేస్తామని అన్నారు. తెనాలి, రేపల్లె డివిజన్ పరిధిలోని గ్రామాల్లో తమ తల్లి జ్ఞాపకార్థం ఇప్పటివరకు అనేక సేవలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ పి ప్రకాష్, ఈరే మినిస్ట్రీస్ బృందం, పెద్దలు పాల్గొన్నారు.

సహాయం అందజేస్తున్న విజయనగర కాలనీ వాసులు

రూ.1.17 లక్షల సాయం

ప్రజాశక్తి - చీరాల

భారీ వర్షాలకు వరద బీభత్సం సృష్టించిన ప్రాంతాల్లో బాధితులను ఆదుకునేందుకు మండలంలోని విజయనగరకాలనీ వాసులు సేకరించిన రూ.1.17లక్షలను ఎంఎల్ఎ ఎంఎం కొండయ్యకు కాలనీ వాసులు శనివారం అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు కాలనీ వాసులు సేకరించిన మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి జమ చేసేందుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కొండయ్య మాట్లాడుతూ కారంచేడు బాధితులు చాలా మంచి పని చేశారని అన్నారు. కారంచేడు బాధితుడు తేళ్ల వెంకటస్వామి మాట్లాడుతూ 1985 జూలై 17న కారంచేడు సంఘటనకు ఉమ్మడి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆదుకున్నారని అన్నారు. ఆ రుణం తీర్చుకునే క్రమంలో తమవంతు మానవతా దృక్పథంతో ప్రతి ఇంటి నుంచి విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయనిధికి పంపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దుడ్డు సుందరరావు, సంఘ పెద్దలు తేళ్ల లక్ష్మీప్రసాద్, తేళ్ల దేవదానం, తేళ్ళ ప్రసాద్, దుడ్డు ఏసుపాదం, గ్రామస్తులు తేళ్ల పేరయ్య, తేళ్ల లక్ష్మయ్య, తేళ్ల సదానందరావు, దుడ్డు యాకోబు, బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య, దుడ్డు వందనం, తేళ్ల సుబ్బారావు, తేళ్ల రాంబాబు, తేళ్ల రవి, ఉసురుపాటి అంకయ్య, తేళ్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

ప్రజాశక్తి -కారంచేడు

విజిబుల్ పోలీస్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు చీరాల, పర్చూరు రహదారిపై శనివారం వాహనాలు తనిఖీ చేశారు. ఎస్పీ తుషార్ డుడి ఆదేశాల మేరకు ఎస్ఐ వెంకట్రావు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - మేదరమెట్ల

ఎంఆర్‌పి కన్న అదనంగా ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎఒ పి శ్రీనివాసరావు హెచ్చరించారు. మేదరమెట్లలో ఎరువుల దుకాణాల్లో ఆయన శనివారం తనిఖీలు నిర్వహించారు. ఎరువులను ఎక్కువ ధరలకు అమ్మితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, 6ఎ కేసు నమోదు చేస్తామని అన్నారు. రైతులు ఎరువులను కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఆ రసీదులో కొన్న వారి సంతకం, అమ్మిన వారి సంతకం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కర్ణాటక ఫర్టిలైజర్స్, అనంతలక్ష్మి ఫర్టిలైజర్స్ ఎరువుల షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.

అద్దంకి : ఎరువులు అధిక ధరలకు అమ్మితే లైసెన్సులు రద్దు చేసి కేసులు నమోదు చేస్తామని ఎడిఎ కె ధనరాజ్ అన్నారు. మండలంలోని ఎరువుల దుకాణాలను ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణతో కలిసి శనివారం తనిఖీలు చేశారు.

కారంచేడు : మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను ఎఒ సుధీర్ బాబు శనివారం తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాల్లో పురుగు మందులు, విత్తనాలు ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని సూచించారు. అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదులు అందితే ఆ దుకాణాలపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని, దుకాణ లైసెన్స్ కూడా రద్దు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

మార్టూరు రూరల్ : ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతులకు ఎరువులు విక్రయించాలని, కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎడిఎ కెవి శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని ఎరువుల దుకాణాల్లో ఏఓ వీరగంధం కిరణ్ కుమార్‌తో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు దుకాణాల్లో రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం

దుకాణంలో తనిఖీ చేస్తున్న మార్టూరు ఎడిఎ శ్రీనివాసరావు

ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు సేవ కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎక్కడైనా వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల విక్రయదారులు ఎటువంటి అవకతవకలకు పాల్పడినా క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని తెలిపారు.

భట్టిప్రోలు : ఎరువులు, పురుగు మందులకు రైతుల నుండి అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఒ గొల్లపోతు మీరయ్య హెచ్చరించారు. స్థానిక సోమశేఖర ఫర్టిలైజర్స్‌లో శనివారం పురుగు మందులు, ఎరువుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. గోడౌన్ తనిఖీ చేశారు. ఎంఆర్‌పి ధరల కంటే ఎరువులను అధిక ధరలకు వికరిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులకు నాణ్యమైన పురుగు మందులు విక్రయించాలని అన్నారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే అలాంటి దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు భట్టిప్రోలు, సూరేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

పంగులూరు : ఎరువులను ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని మార్టూరు ఎడిఎ కెవి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను ఆయన శనివారం పరిశీలించారు. ఎరువుల షాపుల డీలర్లు ఎరువులు నియంత్రణ చట్టం 1985 ప్రకారం ఎరువులు బస్తాల మీద ఉన్న గరిష్ట ధరకు మాత్రమే అమ్మాలని అన్నారు. షాపుల్లో ఉండే ఎరువుల నిల్వలను, గరిష్ట ధరల పట్టిక కనపడే విధంగా ప్రదర్శించాలని చెప్పారు. ఆ విధంగా లేని ఎరువుల దుకాణాలపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఒ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చీరాల : ఎరువుల దుకాణాలను ఎఒ సుమతి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువులు రిటైల్ షాపుల్లో గరిష్ట రిటైల్ ధర కన్నా ఎక్కువ ధరకు అమ్ముతున్నారని, బ్లాక్ మార్కెటింగ్ జరుగుతుందని ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందడంతో కలెక్టర్ జె వెంకట మురళి, వ్యవసాయ అధికారి వై రామకృష్ణ ఆదేశాల మేరకు ఎరువుల దుకాణాలన్నీ ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. దుకాణాలు వద్ద ఎరువుల స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు, బిల్ బుక్స్, ఇన్వాయిస్, లైసెన్ కాపీ వంటి రికార్డులను తనిఖీ చేశారు. దుకాణాల వద్ద ఉన్న రైతులను కూడా అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ బోర్డు ప్రతి రోజు అప్డేట్ చేయాల్సిందిగా సూచించారు.

పర్చూరు : ఎరువులు ఎంఆర్‌పి ధరల కంటే ఎక్కువ రేట్లకు అమ్మితే డీలర్లపై 6ఎ కేసులు నమోదు చేస్తామని ఎడిఎ ఎన్ మోహనరావు హెచ్చరించారు. స్థానిక మహాలక్ష్మి సీడ్స్, సతీష్ ట్రేడర్స్, రాజేష్ ట్రేడర్స్, గొట్టిపాటి రమణయ్య అండ్ కో ఎరువుల షాపులను ఇంచార్జ్ ఎఒ వేణుగోపాల్‌తో కలసి తనిఖీ చేశారు. 50కేజీల డిఎపి ఎరువును రూ.1350కి మాత్రమే అమ్మాలని, యూరియా రూ.266 కు అమ్మాలని చెప్పారు. మిగతా కాంప్లెక్స్ ఎరువులు ఎంఆర్‌పి రేట్లకు మించి అమ్మకూడదని చెప్పారు.

అద్దేపల్లిలో పొలాలు పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

నీట మునిగిన పొలాలు పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను బాపట్ల వ్యవసాయ శాస్త్రవేత్తలు శనివారం పరిశీలించారు. వర్షాలు కురిసి 20రోజులు గడిచినప్పటికీ నేటికీ పంట పొలాల్లో నీరు నిల్వ ఉండి వేసిన నాట్లు పూర్తిగా చనిపోయి కాళీ భూములుగా కనిపిస్తుండటంతో రైతులు ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో శాస్త్రవేత్తలను ఆశ్రయించారు. ఖాళీ భూమిలో మరో సారి వరి నారు పోసుకొని నాట్లు వేసుకోవాలా లేక రబీ సీజన్‌కు ముందుగా అపరాలు సాగు చేసుకోవాలా అనే సందిగ్ధంలో ఉన్న రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు సలహాలు అందించారు. తక్కువ రోజులు కలిగిన వరి వంగడాలు సాగు చేసుకుంటే రభీకి సమయం అనుకూలంగా ఉండవచ్చని వివరించారు. కార్యక్రమంలో డిడిఎ విజయనిర్మల, ఏరువాక శాస్త్రవేత్త మురళీధర్, వరి వ్యవసాయ పరిశోధన స్థానం కృష్ణవేణి, డిఆర్‌సి ఎడిఎ సయ్యద్ అక్తర్ హుస్సేన్, రేపల్లె ఎడిఎ విజయబాబు, ఎఒ జి మీరయ్య, విఎఎలు నరేష్, మైత్రి, రజిని, రత్నరాజు పాల్గొన్నారు.

ఆటలతో మానసిక, శారీరక ధృడత్వం

ప్రజాశక్తి - అద్దంకి

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో యోగా, చెస్, షటిల్, కోకో పోటీలు నిర్వహించి క్రీడాకారుల ఎంపిక చేశారు. ఎంఇఒ గంగాధర్, పాఠశాల హెచ్‌ఎం పి గంగాధరావు మాట్లాడుతూ ఆటలు శారీరక, మానసిక వికాసాన్ని కలిగిస్తాయని అన్నారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ వి సుధాకరరావు మాట్లాడుతూ శారీరక, మానసిక ఉల్లాసానికి వ్యాయామం ఎంతో దోహదపడతా యని అన్నారు. క్రీడా కోఆర్డినేటర్ కె సుబ్బారావు మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు ఆటలు బంగారు బాటలు వేస్తాయని అన్నారు. కార్యక్రమంలో పిడి కృష్ణారావు, జెకె సుధాకర్, శారద, బి ప్రభాకర్, పి లావణ్య, రవి, వాసు పాల్గొన్నారు.

ఆటల్లో విజేతలు వీళ్లే

కోకో అండర్ 14 బాలుర విభాగంలో మైలవరం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విన్నర్స్‌గా, తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ రన్నర్స్, అండర్ 14 బాలికల విభాగంలో తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విన్నర్స్, శంకవరప్పాడు జడ్పీహెచ్ స్కూల్ రన్నర్స్, అండర్ 17 బాయ్స్ కోకోలో తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విన్నర్స్, ప్రభుత్వ హై స్కూల్ రన్నర్స్, అండర్ 17 బాలికల కోకో తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విన్నర్స్, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల రన్నర్స్, అండర్ 14 బాలికల యోగాలో తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విన్నర్స్, మైలవరం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ రన్నర్స్, అండర్ 17 బాలికల యోగా తిమ్మాయపాలెం జెడ్పీహెచ్‌ఎస్

కబడి, వాలీబాల్, బ్యాట్మెంటన్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

స్కూల్ విన్నర్స్, మైలవరం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ రన్నర్స్, అండర్ 14 బాలుర యోగలో తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విన్నర్స్, మైలవరం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ రన్నర్స్, అండర్ 17 బాలుర యోగలో తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విన్నర్స్, మైలవరం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ రన్నర్స్, అండర్ 17 బాలుర, బాలికల బ్యాడ్మింటన్‌లో బొమ్మనంపాడు విద్యార్థులు విన్నర్స్, శంఖవరపాడు విద్యార్థులు రన్నర్స్, అండర్ 14 బాలుర బ్యాడ్మింటన్ విన్నర్స్ బొమ్మనంపాడు, రన్నర్స్ శంకవరపాడు, అండర్ 14బాలికల బ్యాడ్మింటన్ విన్నర్స్ బొమ్మనంపాడు, రన్నర్స్ తిమ్మాయపాలెం, అండర్ 14 బాలికల చెస్ విన్నర్స్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, రన్నర్స్ తిమ్మాయపాలెం, అండర్ 17బాలికల చెస్ విన్నర్స్ తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్, రన్నర్స్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, అండర్ 14 బాలుర చెస్ విన్నర్స్ తిమ్మాయపాలెం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్, రన్నర్స్ శంకవరపాడు, అండర్ 17బాలుర చెస్ విన్నర్స్ శంకవరపాడు, రన్నర్స్ తిమ్మాయపాలెం విద్యార్థులు నిలిచారు.

మేదరమెట్ల : కొరిశపాడు మండలం రావినూతలలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మెంటన్ పోటీలను శనివారం ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ మండల కో ఆర్డినేటర్ ఖాజావలి మాట్లాడుతూ 2 రోజులపాటు పోటీలకు సంబంధించి క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. అనంతరం ఆటలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి నియోజకవర్గ ఆటల పోటీలకు పంపనున్నట్లు చెప్పారు. పిఈటిలు జ్వాలా లక్ష్మి, సురేష్, కళ్యాణి, శ్రీనివాసరావు, నాగార్జున, రాజా పాల్గొన్నారు.

భట్టిప్రోలు : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక టీఎం రావు ఉన్నత పాఠశాల్లో పీడీలు, పీఈటీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈఓ నీలం దేవరాజు ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఈనెల 23న టిఎం రావు ఉన్నత పాఠశాల్లో బాలికల కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, వ్యక్తిగత క్రీడా పోటీలు జరుగుతాయని అన్నారు. 24న బాలురకు పోటీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అండర్ 14, 17 విభాగాల్లో జరిగే పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సి రామకోటేశ్వరరావు, కస్పాండెంట్ మల్లికార్జునరావు, మండల కోఆర్డినేటర్ చేబ్రోలు శ్రీనివాసరావు, పిఈటిలు పాల్గొన్నారు. ఎస్‌జిఎఫ్ఎ ఆధ్వర్యంలో మండల స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న దాతలు

క్రీడాకారులకు దుస్తులు బహూకరణ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల 1993-94 పూర్వ విద్యార్థి కోలా మోహనరావు విద్యార్థినీ, విద్యార్థులు 60మందికి క్రీడా దుస్తులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బి శేఖరరావు మాట్లాడుతూ పందిళ్ళపల్లికి చెందిన ప్రస్తుతం తమిళనాడు సిరిపురంలో ఉద్యోగం చేస్తున్న మోహనరావు తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు చేయూత అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు బహూకరించిన దుస్తులను ఉపయోగించుకొని, ఆటల్లో మంచి ప్రతిభ కనబరచి పాఠశాలకు పేరు తీసుకు రావాలని అన్నారు. కార్యక్రమంలో భవానిదేవి, శివశంకర్, పిడిలు కె నాగేశ్వరరావు, టీ వెంకటేశర్లు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో శాంతి దినోత్సవం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితిలోని సభ్య దేశాలన్నీ సెప్టెంబర్ 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవం జరుపుకుంటాయని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాల మధ్య శాంతి ఎంతో అవసరమని అన్నారు. దురదృష్ట వశాత్తు ప్రపంచమంతా యుద్ధమేఘాలు కమ్ము కున్నాయని అన్నారు. యుద్ధం వలన ఎవరికీ ప్రశాంతత ఉండదని అన్నారు. కావున మనమంతా శాంతి కోసం పాటుపడాలని కోరారు. సమాజంలో శాంతి నెల కొల్పేందుకు ప్రభుత్వాలతోపాటు ప్రజలు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, పసుపులేటి ఆంజనేయులు పాల్గొన్నారు.

పాత మాగులూరులో పారిశుధ్య పనుల నిర్వహణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పాత మాగులూరులో సర్పంచి జిర్రా విజయబాబు, పంచాయతీ అధికారులు పారిశుధ్య పనులను శనివారం ప్రారంభించారు. గ్రామంలోని వీధుల వెంట పేరుకుపోయిన మురికి నీటిని తొలగిస్తున్నారు. వీధుల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమలు ప్రబల కుండా పాకింగ్ నిర్వహించారు. ప్రతి వీధికి విద్యుత్ బల్బులు అమర్చినట్లు తెలిపారు. ఇటీవల గ్రామంలో చికెన్ గున్యా వ్యాధి వ్యాపించడంతో వ్యాధి నిరోధకానికి ముందుగా గ్రామంలో పారిశుద్యం మెరుగు పర్చాలని వైద్యుల సలహా మేరకు పారిశుధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు.

పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు

నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ ఆధ్వర్యంలో సింగరకొండ శ్రీరామ వృద్ధుల ఆశ్రమంనకు పసుపులేటి భాను ప్రకాష్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన తాతయ్య, రొటేరియన్, విశ్రాంత టెలీకామ్ ఎఈ పసుపులేటి ఆంజనేయులు సౌజన్యంతో నిత్యవసర సరుకులు అందజేశారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చప్పిడి వీరయ్య, సుధా కరరావు, మలాది శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, ఆంజనేయులు, రంగయ్య పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు వితరణ

మార్కాపురం ఎబిసిడబ్ల్యుఒపై చర్యలు తీసుకోండి

- సమస్యలకు బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నిర్లక్ష్యమే కారణం
- రౌండ్ టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్

మాట్లాడుతున్న రమాదేవి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మార్కాపురం ఎబిసిడబ్ల్యుఒపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవటం దారుణమని, జిల్లా బిసి సంక్షేమాధికారి నిర్లక్ష్యమే ఇన్ని సమస్యలకు కారణమని రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు విమర్శించారు. ఒంగోలులోని ఎల్‌బిజి భవన్‌లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ హాస్టల్‌లో మహిళా వర్కర్ లైంగిక వేధింపులకు గురవుతున్న ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలని, విచారణ కమిటీలో మహిళా అధికారిని కూడా చేర్చాలని డిమాండ్ చేశారు. విద్యార్థి జెఎసి అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ హాస్టళ్లలో మెనూ ప్రకారం భోజనం పెట్టని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏడు నెలలుగా వర్కర్లకు ఉద్దేశపూర్వకంగా జీతాలు అడ్డుకోవడం దుర్మార్గమని, ఇందుకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ అధికారికి పలుసార్లు సమస్యలను తీసుకెళ్లామని, వీటిపై మెమోలు ఇచ్చి పరిష్కారం అయినట్లుగా చూపించారన్నారు. మార్కాపురం ఏబిసిడబ్ల్యుపై తగిన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. దీనిని ఆసరాగా చేసుకొని మార్కాపురం ఏబిసిడబ్ల్యుఒ ఇష్టారీతిగా వ్యవహరించారని, మొత్తం శాఖ పరిధిలో జిల్లా అధికారి నుండి కిందిస్థాయి అధికారుల వరకు గతంలో వచ్చిన పిర్యాదుల విషయంలో విచారణ జరపాలని కోరారు. చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ తిరుపతిరావు మాట్లాడుతూ మెమోల పేరుతో కాలయాపన చేస్తూ సంఘం నాయకులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాలను తారుమారు చేసే పనిచేస్తున్నారన్నారు జిల్లా స్థాయి అధికారితో విచారణ కమిటీ వేసి వెంటనే విచారణ ప్రారంభించాలని కోరారు. ఒకవైపు కలెక్టర్ హాస్టళ్లను సందర్శించి సమస్యలపై పనిచేస్తుంటే.. మరోవైపు సంక్షేమాధికారులు చావ కింద నీరులా నిర్లక్ష్య పద్ధతిలోనే కొనసాగుతున్నారన్నారు.

మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి ఎన్.వెంకటేశ్వర్లు

హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్

మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా జడ్జి, ఎస్‌పి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ప్రకాశం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి యన్.వెంకటేశ్వర్లుని జిల్లా జడ్జి ఎ.భారతి, కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ మర్యాదపూర్వకంగా శనివారం ఒంగోలు శనివారం ఎన్ఎస్‌పి అతిథి గృహంలో హైకోర్టు జడ్జిని ఒంగోలు ఆర్డిఒ సుబ్బారెడ్డి, ఒంగోలు డి.ఎస్.పి. ఆర్.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి మోహన్‌దాస్, పలువురు సీనియర్ న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని వివిధ తరహా పెండింగ్ కేసులు, వాటి సత్వర పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై జస్టిస్ ఎన్.వెంకటేశ్వర్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పిలతో చర్చించారు.

పోలీస్‌స్టేషన్ల పరిధిలో 'పల్లె నిద్ర'

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో రాత్రి బస చేసి పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు గురించి, సైబర్ నేరాలు జరుగుతున్న విధానం గురించి, వాటి బారిన పడకుండా ప్రజలు ఏ విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని స్వర్ణపురం గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై స్థానికంగా జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు, వివాదాలు, నేరాలు, స్థానికంగా ఉన్న సమస్యల గురించిన సమాచారం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెదుళ్ళపల్లి ఎస్సై జనార్ధన్ పాల్గొన్నారు.

భక్తుల మనోభావాలు దెబ్బతీశారు..

మంత్రి డాక్టర్ వీరాంజనేయ స్వామి

మాట్లాడుతున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

'గత ఐదేళ్లలో టీటీడీని అపవిత్రం చేసింది మీరు కాదా జగన్ రెడ్డి? కోట్లాది మంది భక్తులు అమృతంలా భావించే శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు' అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఈ పాపం ఊరికే పోదని, లడ్డుకు వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు ఎన్.డి.డి.బి ల్యాబ్ నివేదిక చెప్పిందన్నారు. నెయ్యి స్వచ్ఛతకు సంబంధించి ఎస్-విలువ 95.68 నుంచి 104.32 ఉండాలి కానీ అతి తక్కువగా 20.32 ఉందన్నారు. దీనికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు. గుమ్మడికాయ దొంగల్లా జగన్, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ప్రశ్నించారు. తప్పులు చేయడం బుకాయించడం వైసిపి నేతలకు అలవాటే అన్నారు. శ్రీవారి ప్రసాదం కల్తీ ఘటనపై సిబిఐ ఎంక్వయిరీ కోరే ధైర్యం వైసిపీకి ఉందా? అని అన్నారు. ఆరోపణలు చేయడం అసత్యాలు, అబద్ధాలతో ఎదుటివారిపై బురద చల్లడం వైసిపి నైజం అని తెలిపారు. గతంలో శ్రీవారి పింక్ డైమండ్ చంద్రబాబునాయుడు ఇంట్లో ఉందంటూ వైసీపీ నేతలు ఆరోపణలు చేశారన్నారు. గత ఐదేళ్ల ఆ పింక్ డైమండ్ని ఎందుకు కనిపెట్టలేకపోయారని ప్రశ్నించారు. వైసీపీ నేతలు చంద్రబాబునాయుడిపై విమర్శలు చేయడం మాని.. శ్రీవారి ప్రసాదం కల్తీపై వెంకటేశ్వరస్వామి భక్తులకు సమాధానం చెప్పాలన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ప్రజలకు ఎస్‌పి ఏఆర్ దామోదర్ సూచనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విదేశాల్లో నివసిస్తున్న మీ వాళ్ళ కేసుల్లో ఇరుక్కున్నారని, వారిని కేసు నుండి విడిపించే నెపంతో కుటుంబ సభ్యుల నుండి పెద్దమొత్తంలో కాజేస్తున్న సైబర్ నేరగాళ్ళతో అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి ఏఆర్.దామోదర్ దామోదర్ హెచ్చరించారు. విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో ఉంటున్న మీ వాళ్ళు అక్కడ ఏదో ఒక నేరంలో ఇరుక్కున్నారని, వారిపై కేసు నమోదు అయిందని సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేస్తున్నారన్నారు. విదేశాల్లో లేదా ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటున్న, ఉద్యోగం చేస్తున్న మీ వాళ్ళ వివరాలు అన్ని సరిగా చెబుతున్నారని, వివిధ విభాగాలు పంపినట్లు ఉండే ఫేక్ డాక్యుమెంట్స్, నోటీసులు పంపుతారన్నారు. పోలీస్ అధికారులుగా మాట్లాడుతూ మిమ్మల్ని నమ్మించే ప్రయత్నం చేస్తారన్నారు. మీ వాళ్ళు పెద్ద కేసులో ఇరుక్కున్నారని, ఎప్పటికి బయటకి రారని బాగా భయపెడతారన్నారు.

తరువాత మిమ్మల్ని వీడియో కాల్ లోకి తీసుకొని రకరకాల ప్రశ్నలు అడుగుతూ, మీ పిల్లలకి కాల్ చేయనీయకుండా చేస్తారన్నారు. వీడియో కాల్ కట్ చేస్తే.. మీ వాళ్లని ఆ నేరంలో నుండి బయటపడేలా చేయడానికి ఎటువంటి సహాయం ఉండదని బెదిరిస్తారన్నారు. చివరగా మీ వాళ్ళ ఆ కేసు నుండి నుండి బయటపడేలా చేస్తామని చెప్పి, పెద్దమొత్తంలో డబ్బుని దోచేస్తారన్నారు. మీ పేర ఎఫ్‌డీ-ఎక్స్ కొరియర్ లేదా ఇండియా పోస్ట్ ఆఫీస్ నుండి పార్సెల్ వచ్చిందని, అందులో డ్రగ్స్, ఫేక్ పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని ఫోన్ చేస్తారన్నారు. ఇటువంటి ఫోన్ కాల్స్ నమ్మవద్దని ఎస్‌పి సూచించారు. ఇటువంటి కాల్స్ వస్తే, వెంటనే కాల్ కట్ చేసి బంధువులకు ఫోన్ చేసి.. నిర్ధారించుకోవాలన్నారు. తరువాత సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ఎట్టి పరిస్థితుల్లో, అకౌంట్ వివరాలు, ఒటిపిలు, పాస్‌వర్డ్‌లు ఎవరికి ఇవ్వవద్దని వాళ్ళు అడిగిన డబ్బును పంపించవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అవగాహనతో ఉండాలని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చేయాలని ఎస్‌పి తెలియజేశారు.

మద్యం రూ.99.. పామాయిల్ రూ.120

ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు మండలంలో మద్దిరాలపాడులో సిఎం చంద్రబాబునాయుడు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం క్వార్టర్ బాటిల్‌ను రూ.99కే అందిస్తామని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ప్రజలకు అత్యవసరంగా తగ్గించాల్సింది మద్యం ధరా? అనేది సామాన్యుల ప్రశ్న.. గత వారంలోనే వంటనూనె ధరలు విపరీతంగా పెరిగాయి. పామాయిల్ ధర రూ.100 నుంచి రూ.120కి చేరుకుంది. బియ్యం ధర క్వింటాకు రూ.200 వరకు పెరిగింది. ఉల్లి ధర రూ.70కి చేరింది. ఇవన్నీ నిత్యావసరాలు.. ఇవి కొని.. తింటేనే సామాన్యులకు పూట గడిచేది. ఇలాంటి నిత్యావసరాల ధరల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గాలికొదిలేసింది. నిత్యావసరాల ధరలు తగ్గించాలని ఐద్వా జిల్లా కమిటీ కూడా మీడియా సమావేశంలో డిమాండ్ చేసింది. ఇవేమీ పట్టని ప్రభుత్వం మాత్రం మద్యం క్వార్టర్ రూ.99కే ఇస్తామని మళ్లీమళ్లీ చెబుతోంది. పైగా పాలకులు చెప్పేదేందంటే.. 'ఇది మంచి ప్రభుత్వం'.?

రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నట్లు మద్దిరాలపాడులోని సభలో సిఎం చంద్రబాబు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా ఉన్న ఇసుక విషయమై కొంత స్పష్టతనిచ్చారు. గుండ్లకమ్మ పరిధిలో స్థానికులు తమ అవసరాల మేరకు గ్రామాల్లో బైరబండి, ట్రాక్టర్ ద్వారా ఇసుకను తీసుకెళ్లవచ్చన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఖజానా ఖాళీ అయినా.. 100 రోజుల్లోనే 100కు పైగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేసినట్లు చెప్పారు. వంద రోజుల్లోనే ప్రజలందరికీ ఒక భరోసా కల్పించి ఇది మంచి ప్రభుత్వంగా రుజువు చేసామన్నారు. రానున్న ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని కానీ కూటమి ప్రభుత్వం పంచాయతీలకు నిధులు కేటాయించి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. స్వర్ణ గ్రామ పంచాయతీ పేరిట రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించి రూ.4,500 కోట్ల విలువైన ఉపాధి హామీ పనులకు తీర్మానాలు చేశారన్నారు. నిరుద్యోగ యువతకు 16,437 ఉపాధ్యాయ నియామకాలకు మెగా డీఎస్సీకి చర్యలు తీసుకున్నామని చెప్పారు. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుండి రూ.10లక్షలకు పెంచామని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల లోను అగ్రగామిలో నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందన్నారు.

కృష్ణా నది వరద విపత్తు కారణంగా బాపట్ల జిల్లాలో పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. ముఖ్యంగా జిల్లాలోని రైతులకు అపార నష్టం జరిగింది. జిల్లాలో 1.81 లక్షల ఎకరాలు సాగవుతుండగా, సుమారు 61 వేల ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయి. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లోని 24 లంక గ్రామాలకు చెందిన రైతులు భారీగా నష్టపోయారు. విపత్తుకు గురైన ప్రాంతాలలో బ్యాంకర్లు రుణ సదుపాయం కల్పించాల్సిఉంది. రుణాలను రీ షెడ్యూల్ చేయాల్సి ఉంది. వరదముంపు కారణంగా జిల్లాలో 7,970 గృహాలు జలదిగ్బంధంలో చిక్కుకుని దెబ్బతిన్నాయి. 3 మండలాల్లోని 24 గ్రామాలు నీట మునిగాయి. 30 వేల మంది బాధితులయ్యారు. 194 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. 214 కచ్చా గృహాలు, 245 పూరిళ్లు, 438 గేదెల షెడ్లు దెబ్బ తిన్నాయి. 24 గేదెలు, ఒక దున్నపోతు, 34 గొర్రెలు, మేకలు, 351 కోళ్లు మృతి చెందాయి. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం కోసం జిల్లాకు రూ.7.09 కోట్లు నిధులు రావాల్సి ఉంది. పంటలు నష్టపోయిన రైతులకు సుమారు రూ 60 కోట్ల మేర పెట్టుబడి సాయం మంజూరు కావలసి ఉంది.

గత మూడేళ్లుగా పశ్చిమ డెల్టా పరిధిలోని సాగునీటి కాలువల మరమ్మతులు లేకపోవడంతో వరదల కారణంగా కాలువకు గండ్లు పడ్డాయి. దీంతో కొమ్మమూరు కాలువ ద్వారా వస్తున్న కొద్దిపాటి నీరు కూడా పంట పొలాలకు చేరే వీలులేకుండా పోతుంది. వరదల కారణంగా కొమ్మమూరు కాలవపై పలు చోట్ల పడిన గండ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చివేస్తేనే సాగునీరు సమృద్ధిగా విడుదల చేయడం సాధ్యపడుతుంది. జిల్లాలోని అన్ని పంటకాల్వల గండ్లను పూడ్చి మాగాణి రైతుల అవసరాలకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయాల్సి ఉంది. ఈ లోపు వారబందీ విధానంలో అయినా మాగాణి భూములకు సాగునీరు అందించాల్సి ఉంది.